

గాజాపై వాక్యూమ్ బాంబ్‌తో ఇజ్రాయెల్ దాడి!


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




హైదరాబాద్‌లో ఫుట్‌పాత్‌లు ఏవి?


సంపుటి : 01 సంచిక : 98 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 13-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From hyderbad (T.G) : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, hyderbad,


## ఆ సంగతి మర్చిపోయిండ్రా




- కేటీఆర్, హరీష్ రావులు గతంలో పోలీసు అధికారులను ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని, ఆ మాటలు వారు మరిచిపోయారా..? అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు.
- ఒకవేళ మరిచిపోతే ఆ వీడియోలు పంపిస్తానని, ముందు వారిద్దరు పోలీసులపై వాడిన బూతులకు సమాధానం చెప్పి, ఆ తర్వాతే తన గురించి మాట్లాడాలని బీఆర్ఎస్ సోషల్ మీడియాకు వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.
ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.'

"మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబి సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు.

ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది. పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్యకాండకు దిగారు.

కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు

పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన పరాభవం పట్టణ ఎన్నికల్లోనూ తప్పదనే ఆందోళన తోనే రేవంత్ అడుగడుగునా అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారని మండిపడ్డారు.

### ఆ పాపం రేవంత్‌ను
# వెంటాడుతూనే ఉంటది

**ఓటమి భయంతోనే దౌర్జన్యకాండ: కేటీఆర్**

**భారీ మూల్యం తప్పదు**

**దాడులు చేయడం హీనమైన సంస్కృతి**



'పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణు లపై సాగించిన వేధింపులకు, దాడులకు రేవంత్‌రెడ్డి త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది'అని కేటీఆర్ స్పష్టం చేశారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు."మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ మిగతా 2లో

### నా పక్కన పైరవీకారులు లేరు..
## ఉద్యమకారులే ఉన్నారు




- రాజకీయ పార్టీని తాను కచ్చితంగా స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.
- జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాజకీయ పార్టీని తాను కచ్చితంగా స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. మిగతా 2లోం

## వైట్‌హౌస్‌లో ట్రంప్-నెతన్యాహు కీలక భేటీ



ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది.

ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది. వైట్‌హౌస్‌లో 3 గంటల పాటు ట్రంప్-నెతన్యాహు రహస్యంగా సమావేశం అయ్యారు.ఇక ఇద్దరి సమావేశం తర్వాత ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో మిగతా 2లో

## 260 కంపెనీలతో భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు



బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏకంగా 260 కంపెనీలకు చెందిన డెలిగేషన్‌తో ఆయన మిగతా 2లో

## జగ్గారెడ్డి, ఎంపీ అరవింద్‌పై కేసులు నమోదు చేయాలి



- మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున బీఆర్ఎస్ కార్యకర్తలపై , పోలీసు అధికారులపై అనుచితంగా, అసభ్యకరంగా దుర్భాషలాడిన కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.
- సైఫాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అదనపు డీజీపీకి ఒక వినతి పత్రాన్ని అందజేశారు.
- మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి , నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్, మిగతాచోట్ల దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని, వారిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున బీఆర్ఎస్ కార్యకర్తలపై , పోలీసు అధికారులపై అనుచితంగా, మిగతా 2లో

వారం క్రితం తొలి విడతలో రూ.259.63 కోట్లు విడుదల

రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులు విడుదల

పెండింగ్‌లో ఉన్న మరో రూ.2,400 కోట్ల నిధులు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.

రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు సీఎం.

ఈ భేటీలో మామునూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి.

మామునూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు.

అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు.

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు.

### మెజారిటీ స్థానాల్లో
# విజయం సాధిస్తాం

**'గాంధీ సరోవర్' శంకుస్థాపనకు రండి..**

**పురపోరులో సత్తా చాటుతాం: సీఎం రేవంత్**

**అదే ఊపుతో ముందుకెళ్లాలన్న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే**

**రాష్ట్ర రాజకీయాలపై నేతల చర్చ**



అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు సీఎం. ఈ భేటీలో మామునూరు , కొత్తగూడెం, మిగతా 2లో

### జీహెచ్‌ఎంసీ
## విభజనను వ్యతిరేకిస్తున్నాం

మజ్లిస్ పార్టీ ఒత్తిడి, కాంగ్రెస్‌పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లోని మజ్లిస్ ఆధిపత్యం కలిగిన ప్రాంతాలను కోర్ జీహెచ్‌ఎంసీలో చేర్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న పరిస్థితిలో ఇది మరింత భారమవుతుందన్నారు.




మజ్లిస్ పార్టీ ఒత్తిడి, కాంగ్రెస్‌పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లోని మజ్లిస్ ఆధిపత్యం కలిగిన ప్రాంతాలను కోర్ జీహెచ్‌ఎంసీలో చేర్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు.ఇప్పటికే కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న పరిస్థితిలో ఇది మరింత భారమవుతుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ విభజనపై ఎటువంటి అభిప్రాయ సేకరణ చేయకుండా మిగతా 2లో

## దేశాన్ని అమ్మింది కాంగ్రెసే



- రాహుల్ వ్యాఖ్యలపై నిర్మల ధ్వజం
- బడ్జెట్‌పై చర్చకు మంత్రి సమాధానం
- "దేశ ప్రయోజనాలను ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటి అంతర్జాతీయ సంస్థలకు తాకట్టు పెట్టింది కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వమే.

వాణిజ్య ఒప్పందం పేరిట దేశాన్ని మోదీ సర్కారు అమెరికాకు అమ్మేసిందన్న విపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మండిపడ్డారు. మిగతా 2లో

### మాటలు కోటలు దాటితే
# ఆచరణ గడప దాటది

**రిబ్బన్లు కట్ చేయడం తప్ప ఇంకేం చేశారు?**

వారివి అరాచక రాజకీయాలు: హరీశ్ రావు

సీఎం, మంత్రులు సహా కాంగ్రెస్ నేతల అధికార దుర్వినియోగం

గురుకులాలు, ఓయూలో భోజనం బాలేదని విద్యార్థులు రోడ్డెక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు.



గురుకులాలు, ఓయూలో భోజనం బాలేదని విద్యార్థులు రోడ్డెక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎక్స్ వేదికగా మిగతా 2లో

### 90 శాతం మున్సిపాలిటీలు,
# కార్పొరేషన్లు కాంగ్రెస్ ఖాతాలో

**పట్టణ ఓటర్లు కాంగ్రెస్ వైపే ఉన్నారు.**

కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం... ఓటర్లు మావైపే నిలిచారు: మహేశ్ కుమార్ గౌడ్

మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తామని కాంగ్రెస్ ధీమా

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకేదం ప్రజల మద్దతు అని వెల్లడి

ఆరు గ్యారంటీల అమలు సానుకూలంగా పనిచేసిందన్న మహేశ్ గౌడ్



తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని మిగతా 2లో

అఖండ భూమి

శుక్రవారం 13-02-2026

## వైట్‌హౌస్‌లో ట్రంప్-నెతన్యాహు కీలక భేటీ

కీలక వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్‌తో చర్చలు జరుగుతున్నాయని.. దౌత్యం అనిశ్చితంగానే ఉందని తెలిపారు. చర్చలు విఫలమైతే సమన్వయం కొనసాగుతుందని సంకేతాలు ఇచ్చారు. ఇరాన్‌తో నిరంతర చర్చలకు ఒత్తిడి తెచ్చానని.. ఇప్పటికీ చర్చలకు డోర్లు తెరిచే ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి వార్నింగ్‌ల దగ్గర నుంచి చర్చలకు ట్రంప్ తెరలేపారు.డిసెంబర్ 28 నుంచి ఇరాన్‌లో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేశారు. పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఇక భద్రతా దళాల కాల్పుల్లో 30 వేల మంది చనిపోయారు. దీంతో ట్రంప్ రంగంలోకి దిగి.. నిరసనకారులను చంపితే సైనిక చర్యకు దిగుతామని వార్నింగ్ ఇచ్చారు. అన్నట్టుగానే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ నౌక అరేబియా సముద్రానికి వచ్చి మోహరించింది. తక్షణమే అణు ఒప్పందం చేసుకోవాలని ఇరాన్‌పై ట్రంప్ తీవ్ర ఒత్తిడి చేశారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ట్రంప్-నెతన్యాహు భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.ఇదిలా ఉంటే అమెరికా నేతృత్వంలో ఏర్పడిన బోర్డ్ ఆఫ్ పీస్‌లో ఇజ్రాయెల్ చేరింది. చాలా రోజుల తర్జన భర్జన తర్వాత నెతన్యాహు సంతకం చేశారు. ఈ ఫోరమ్‌లో పాశ్చాత్య భాగస్వాములతో పాటు టర్కీ, ఖతార్ కూడా ఉన్నాయి. గతంలో గాజాలో వారి పాత్రపై ఇజ్రాయెల్ విమర్శలు చేసింది. మొత్తానికి శాంతి మండలిలో ఇజ్రాయెల్ చేరింది.

## 260 కంపెనీలతో భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు

ఈ నెల 19 నుంచి 21 వరకు మూడ్రోజుల పర్యటనకు వస్తున్నట్లు ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపిందిభారత్‌కు వస్తున్న ఈ బృందం.. బ్రెజిల్ చరిత్రలో విదేశీ పర్యటనకు వెళ్తున్న అతిపెద్ద బృందం కావడం గమనార్హం. అంతేకాదు బ్రెజిల్‌లో ఎన్నికలకు ముందు అధ్యక్షుడు లూలా చివరి విదేశీ పర్యటన కూడా ఇదే. గతేడాది జులైలో బ్రెజిల్ వెళ్లిన ప్రధాని మోడీ.. లూలాతో పలు కీలక అంశాలపై చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్‌లో లూలా పర్యటనకు బ్రెజిల్ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రెసిడెంట్ లూలా ప్రిన్సిపల్ ఫారెన్ పాలసీ సలహాదారు సెల్సో అమోరిమ్ తెలిపారు.వ్యూహాత్మక రంగాలు, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సహకారానికి ఈ పర్యటనలో పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరిగే ఏఐ సమ్మిట్‌లో ప్రెసిడెంట్ లూలా పాల్గొంటారని, అదే సమయంలో విదేశాంగ శాఖ సహకారంతో భారీ బిజినెస్ సమావేశం ఏర్పాటు చేయనున్నామని బ్రెజిల్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ హెడ్ జార్జ్ వియానా తెలిపారు. భారత్‌కు తాము చేసే ఎగుమతులను ఇతర రంగాలకు కూడా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. 260 బ్రెజిల్ కంపెనీల ప్రతినిధులు ఢిల్లీలో జరిగే బిజినెస్ మీటింగ్‌లో పాల్గొంటారని స్పష్టంచేశారు.

## జగ్గారెడ్డి, ఎంపీ అరవింద్‌పై కేసులు నమోదు చేయాలి

అసభ్యకరంగా దుర్భాషలాడిన కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సైఫాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అదనపు డీజీపీకి ఒక వినతి పత్రాన్ని అందజేశారు.మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి , నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్, మిగతాచోట్ల దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని, వారిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అబ్బాస్, మాజీద్ అనే ఇద్దరు రౌడీషీటర్లను వెంట బెట్టుకుని మిర్యాలగూడలో పోలింగ్ కేంద్రం వద్ద సీఐ శివకుమార్ యాదవ్‌ను ఘోరంగా అవమాన పరిచాడని, రాష్ట్రపతి అవార్డు గ్రహిత అయిన సీఐపై నానా దుర్భాషలాడరని ఆరోపించారు.రేవంత్ రెడ్డి అండతోనే కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో పోలీసు శాఖ ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నైని బొగ్గు గని విషయంలో విలేకరులను ఆగమేఘాల మీద అరెస్టు చేయించిన రేవంత్ రెడ్డి పోలీసులను దూషించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రౌడీషీటర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జగ్గారెడ్డి మీద సూమోటో కేసు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలనలో 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అతలంకుతలం అవుతుందని విమర్శించారు. శుక్రవారం మున్సిపల్ కౌంటింగ్ రోజున కాంగ్రెస్ నాయకులు అక్రమాలకు పాల్పడేందుకు కౌంటింగ్ ఏజెంట్లను, బీఆర్ఎస్ అభ్యర్థులను కిడ్నాప్ చేసే అవకాశం ఉందని బీఆర్ఎస్ నాయకులకు అభ్యర్థులకు భద్రత కల్పించాలని పోలీసులను కోరినట్లు ఆయన వెల్లడించారు.కేసీఆర్ హయాంలో పోలీసులపై ఏనాడు కూడా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అసభ్యకరంగా మాట్లాడలేదని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు వాహనాల ఏర్పాటు, ప్రపంచ స్థాయి సౌకర్యాలు , రూ.7 వందల కోట్లతో కమాండ్ కంట్రోల్ రూం, 10లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు శాఖ ప్రతిష్టను పెంచారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి మాత్రం కుట్రతో సిట్‌ల మీద సిట్లను ఏర్పాటు చేసి పోలీసులపైనే దాడులను చేయిస్తున్నారని మండిపడ్డారు.

## దేశాన్ని అమ్మింది కాంగ్రెసే

"దేశ ప్రయోజనాలను ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటి అంతర్జాతీయ సంస్థలకు తాకట్టు పెట్టింది కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వమే. పేదలు, రైతుల ప్రయోజనాలను వాటికి అమ్మేసింది. ఏకంగా దేశాన్నే అమ్మేసింది"అంటూ దుయ్యబట్టారు కేంద్రంలో అధికారంలో ఉండగా షెర్మెల్ షేక్ చర్చల సందర్భంగా దేశాన్ని దాయాది పాకిస్తాన్‌కు తనఖా పెట్టిన, ఏకంగా మన సార్వకచిమత్వం విషయంలో రాజీ పడ్డ చరిత్ర కూడా కాంగ్రెస్‌దేనని ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్ 2026--27పై లోక్‌సభలో జరిగిన చర్చకు నిర్మల బుధవారం సాయంత్రం బదులిచ్చారు. మన దేశాన్ని అమ్మగల, కొనగల వాడెవరూ పుట్టలేదంటూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలను ఆమె పునరుద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ అలాంటి పని ఎప్పటికీ చేయబోరని స్పష్టం చేశారు. ఇంధన, ఆర్థిక, ఆహార, డేటా భద్రత తదితరాలపై రాహుల్ లేవనెత్తిన ఆందోళనలను కొట్టిపారేశారు. ఆ విషయాల్లో అవసరమైన అన్ని చర్యలూ కేంద్రం తీసుకుందని, బడ్జెట్‌లో వాటికి చాలినన్ని నిధులు కేటాయించిందని చెప్పారు. సంబంధిత గణాంకాలను సభకు చదివి వినిపించారు. రాహుల్ అసలు బడ్జెట్‌నే చదవకుండా నిరాధార ఆరోపణలకు దిగారని మండిపడ్డారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ వ్యయాన్ని రూ.53.47 లక్షల కోట్లుగా అంచనా వేసినట్టు నిర్మల సభకు తెలిపారు. "మా ప్రభుత్వం కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తోంది. 2027 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య లోటు 4.3 శాతానికి పరిమితం కావచ్చు"అని అంచనా వేశారు. దేశంలో ఎరువుల కొరత ఉందన్న వార్తలను కొట్టిపారేశారు. వాటి దిగుమతికి బడ్జెట్లో ఏకంగా రూ.1.71 లక్షల కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. కేంద్ర బడ్జెట్లో పశ్?చమబెంగాల్‌కు కేటాయింపులే లేవన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలను నిర్మల తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీ ఏలుబడిలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా మంటగలిశాయంటూ మమతా బెనర్జీ సర్కారు పనితీరును దుయ్యబట్టారు. బెంగాల్లో ఎక్కడ చూసినా బాంబుల సంస్కృతే రాజ్యమేలుతోందని ఆరోపించారు.

## ఆ సంగతి మర్చిపోయిండ్రా

కేటీఆర్, హరీష్ రావులు గతంలో పోలీసు అధికారులను ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని, ఆ మాటలు వారు మరిచిపోయారా..? అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు.ఒకవేళ మరిచిపోతే ఆ వీడియోలు పంపిస్తానని, ముందు వారిద్దరు పోలీసులపై వాడిన బూతులకు సమాధానం చెప్పి, ఆ తర్వాతే తన గురించి మాట్లాడాలని బీఆర్ఎస్ సోషల్ మీడియాకు వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావులకు సంబంధించిన పాత వీడియోలను ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఆ' (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో 34వ బూత్ దగ్గర 'అడ్డూ'అనే కాంగ్రెస్ నాయకుడిని సీఐ గల్లా పట్టి ఈడ్చుకొచ్చి కొట్టినందుకు, తన పార్టీ నాయకుడిని రక్షించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని, అందుకే బూత్ దగ్గరకు వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చిందని జగ్గారెడ్డి వివరణ ఇచ్చారు. ఆ బూత్‌లో అపోజిషన్ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తూ సీఐ తమ నాయకుడిని అవమానించారని ఆయన ఆరోపించారు. కావాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకే సీఐని తిట్టానని, దీనిపై తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయొచ్చని, కానీ పది మందిలో తమ నాయకుడికి జరిగిన అవమానం పోదు కదా? అని ప్రశ్నించారు.ఎన్నికల నిబంధనలను ఆ సీఐ అయినా, నేనైనా ఉల్లంఘిస్తే అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని, అది అందరూ స్వాగతించాల్సిందేనని అన్నారు. న్యాయస్థానంలో ఎవరిది తప్పో, ఎవరిది ఒప్పో తేలుతుందన్నారు. తాను ఈ సంఘటనను నిన్న సాయంత్రం ఐదు గంటలకే వదిలేశానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అయితే, సంగారెడ్డిలో జరిగిన ఈ సంఘటనను కేటీఆర్, హరీష్ రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం.. జగ్గారెడ్డి అధికారులపై దాడి చేస్తున్నారని పదే పదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేటీఆర్, హరీష్ రావులు పోలీసులను దూషించిన తీరును, పోలీసులపై దాడులు చేసిన సంఘటనలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## నా పక్కన పైరవీకారులు లేరు.. ఉద్యమకారులే ఉన్నారు

తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కవితతన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు.గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాల రాయబడ్డాయన్నారు.ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు.

## మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తాం

అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామునూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు.అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, అబ్‌స్ట్రక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తో భేటీ అయ్యారు.ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రిని సీఎం ఆహ్వానించారు. ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రక్షణశాఖ మంత్రికి వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా, మూసీ సంగమ స్థలంలో నిమజ్జనం చేశారని రాజ్‌నాథ్‌సింగ్‌కు వివరించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నామని బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 ను రాజ్‌నాథ్‌సింగ్‌కు రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు మల్లురవి, అనిల్ కుమార్ గౌడ్, వంశీకృష్ణ, కడియం కావ్య ఉన్నారు.

రక్షణ శాఖ భూముల అంశం ప్రస్తావన:

ఈ సందర్భంగా మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అక్కడున్న రక్షణ భూములు ఇవ్వాలని సీఎం కోరినట్లు తెలుస్తోంది. జాతీయ సమైక్యత, గాంధీ విలువలకు సంకేతంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. ఈ ప్రాజెక్టు కోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖకు సంబంధించిన భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని విజ్ఞప్తి చేస్తోంది.తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం రూ.387 కోట్ల నిధులు విడుదల చేసింది. వారం రోజుల క్రితం తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల చేసింది. తాజాగా మరోసారి విడుదల చేయడంతో రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినట్టయింది.ఈ నిధులతో, గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఊతం లభించనుంది. కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు మరో రూ.2,400 కోట్ల నిధులు రావాల్సి ఉంది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండటానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి విడతలుగా నిధులు వస్తున్నాయి. రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందని, మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. దీంతో ఇదే ఊపుతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ముందుకెళ్లాలని ఖర్గే చెప్పారు. బుధవారం ఢిల్లీ వచ్చిన ఆయన నేరుగా తుగ్లక్ రోడ్డులోని అధికార నివాసానికి చేరుకున్నారు. సాయంత్రం 7 గంటల సమయంలో రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, మున్సిపల్ ఎన్నికలు, విజయావకాశాలపై సుమారు 30 నిమిషాల పాటు నేతలు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ వంటి అంశాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని, మున్సిపల్ ఎన్నికల్లో ఈ అంశాలు పార్?టకి కలిసివస్తాయని రేవంత్ వివరించారు. 70 శాతానికిపైగా స్థానాల్లో విజయం సాధిస్తామని, మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటామని చెప్పారు. గెలిచిన మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ల పదవుల్లో బీసీ సామాజిక వర్గం, మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై కూడా ఖర్గే, రేవంత్ చర్చించినట్లు సమాచారం. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా కొద్దిసేపు ఖర్గే, రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయినట్లు తెలిసింది.

బీఆర్ఎస్, బీజేపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

ఇటీవల రాజకీయ, పాలనా పరమైన అంశాలు బయటకు రావడంపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. పార్టీ యంత్రాంగం, ప్రభుత్వం మధ్య సమన్వయం దెబ్బతినకుండా చూసుకోవాలని, నేతల మధ్య విభేదాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని రేవంత్‌కు ఖర్గే హితబోధ చేసినట్లు సమాచారం. అదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు.

## ఆ పాపం రేవంత్‌ను వెంటాడుతూనే ఉంటది

పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది, పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్యకాండకు దిగారు.కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అక్రమంగా లూటీచేసిన వేలకోట్ల ప్రజాధనంతో, ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసుశాఖను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటది" అని కేటీఆర్ పేర్కొన్నారు.రెండేళ్ల లోనే ఘోరమైన పాలనా వైఫల్యాలు మూటగట్టుకు న్న సీఎం రేవంత్ రెడ్డి ఓటమి భయంతో మున్సిపల్ ఎన్ని కల్లో దౌర్జన్యకాండకు దిగార ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన పరాభవం పట్టణ ఎన్నికల్లోనూ తప్పదనే ఆందోళన తోనే రేవంత్ అడుగడుగునా అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారని మండిపడ్డారు. అక్రమంగా లూటీ చేసిన వేల కోట్ల రూపాయలతో ప్రజాతీర్పు నే మార్చాలని చూస్తున్న కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో బుధవారం కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణు లపై సాగించిన వేధింపులకు, దాడులకు రేవంత్‌రెడ్డి త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది'అని కేటీఆర్ స్పష్టం చేశారు. 'ఎన్నిక ల్లో అధికార పక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించినా మొక్కవోని దీక్షతో బీఆర్ఎస్ కార్యకర్తలు వీరో చితంగా పోరాడారు. వారు కనబరిచిన పోరాట స్ఫూర్తి పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చింది'అని కేటీఆర్ కొనియాడారు. ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో అడుగడుగునా అధికార దుర్వినియో గాని కి, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడ్డా రని మాజీ మంత్రి హరీశ్‌రా వు విమర్శించారు. 'నామినే షన్ల దాఖలు మొదలు పోలింగ్ ముగిసేంత వరకు కాంగ్రెస్ అనేక అరాచకాలకు పా ల్పడింది. బీఆర్ఎస్ అభ్యర్థు లను బెదిరించడమే గాక, వారిపై భౌతిక దాడులకు తెగబడటం హీనమైన రాజకీయ సంస్కృతికి నిద ర్శనం. చట్టాన్ని కూడా లెక్క చేయ కుండా అధికార పార్టీ నాయకుల అడుగులకు మడు గులొత్తిన కొందరు పోలీసుల తీరు గర్హనీయం. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు తెగబ డటం ప్రజాస్వామ్య వ్యవస్థ ను అవమానించడమే. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం చివరి వరకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు'అని హరీశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండేళ్ల పాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఓటమి భయంతోనే మునిసిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలకు తెగబడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన పరాభవం పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే సీఎం అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. అక్రమంగా లూటీ చేసిన వేలకోట్ల ప్రజాధనంతో ప్రజాతీర్పునే మార్చాలని చూస్తున్న కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని బుధవారం ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు.

## మాటలు కోటలు దాటితే ఆచరణ గడప దాటది

ఆరోపించారు.సీఎం పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి.. గురుకులాల్లో ఉన్న అధ్వాన్న పరిస్థితులపై సమీక్షించలేరా? అని ప్రశ్నించారు. కల్తీ ఆహారం తమకొద్దని నారాయణఖేడ్ మండలం ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కడం, భోజనం బాగుండటం లేదని హైదరాబాద్ నడిగడ్డపై ఉస్మానియా విద్యార్థులు రాత్రి నుంచి నిరసన చేయడం సీఎంకు కనిపించడం లేదా అని నిలదీశారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నా.. విద్యాశాఖను తనవద్దే ఉంచుకున్న సీఎం ఉలుకు పలుకు లేకుండా ఉండటం ఆశ్చర్యంగా ఉందన్నారు.నిత్యం గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గురుకులాల్లో నెలకొన్న అధ్వాన్న పరిస్థితులపై సమీక్షించే తీరిక లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఉస్మానియాకు వెళ్లి రిబ్బన్లు కట్ చేయడం తప్ప రెండున్నరేండ్లుగా చేసిన అభివృద్ధి ఏముంది? మాటలు కోటలు దాటితే ఆచరణ గడప దాటది అనడానికి ముఖ్యమంత్రి పర్ఫెక్ట్ ఉదాహరణ అని హరీష్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే అంటూ ఇప్పటి వరకు 62 సార్లు ఢిల్లీకి పోయిన రేవంత్ రెడ్డి.. ఏం సాధించారో మొన్నటి కేంద్ర బడ్జెట్ తోనే తేటతెల్లమైందన్నారు. ఒకవైపు గురుకులాల ఖ్యాతిని మసకబార్చిన రేవంత్ రెడ్డి, మరో వైపు అంచనాలు పెంచి కమీషన్లు దండుకోవడానికే యంగ్ ఇండియా స్కూల్స్ (శిబఅస్త్ర ×అఒఖు గాఎష్ఠశిశీశ్రీం) పేరిట భారీ నాటకానికి తెరతీసిందని దుయ్యబట్టారు. కూట్లో రాయి తీయలేనోడు, ఏట్లో రాయి తీస్తడన్న చందంగా గురుకులాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టలేని ప్రభుత్వం, అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పురుగుల్లేని అన్నం కోసం విద్యార్థులు నడిరోడ్డెక్కి నిరసన తెలియచేయాల్సిన దుస్థితి కల్పించడమేనా ఇందిరమ్మ రాజ్యం? ఉస్మానియా విద్యార్థులు, తల్లిదండ్రులకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా అవమానించడమేనా మీ ప్రజాపాలన? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పరిపాలన అంటే ప్రగల్భాలు పలకడం కాదు, ప్రతిపక్షాలపై బూతుల వర్షం కురిపించడం అంతకంటే కాదన్నారు. హార్వార్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయానికి వెళ్లి వచ్చినా కూడా.. సీఎం రేవంత్ విద్య పట్ల, విద్యార్థుల పట్ల ప్రాధాన్యం చూపకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మీద దృష్టి సారించి, గురుకుల విద్యార్థులకు పురుగుల్లేని భోజనం అందించాలని, ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు కాంగ్రెస్ నేతలంతా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా తప్పుడు చర్యలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ శాసన సభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. నామినేషన్ల ప్రక్రియ నుంచి పోలింగ్ ముగిసే వరకు కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ అరాచకాలకు తెగబడ్డాయని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి క్షేత్రస్థాయి నాయకుల వరకు అందరూ అధికార మదంతో చట్టాన్ని చుట్టంలా వాడుకున్నారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాం తులకు గురిచేయడమే కాకుండా, వారిపై భౌతిక దాడులకు తెగబడటం నీచమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని మండిప డ్డారు. డబ్బు సంచులు, కుట్రలు, కుతంత్రాలతో ప్రజాతీర్పును ప్రభావితం చేయా లని కాంగ్రెస్ చూస్తోందని, ఇది ప్రజాస్వామ్య వ్యవ స్థకే అవమా నమని పేర్కొన్నారు. కొందరు పోలీసు అధికారులు చట్టాన్ని అమలు చేయాల్సింది పోయి, అధికార పార్టీ నేతల అడుగు లకు మడుగు లొత్తారని ధ్వజమెత్తారు. అధికారపార్టీ ఎన్ని అకృత్యాలకు పాల్పడినా అదర కుండా, బెదరకుండా గులాబీ జెండా గెలుపు కోసం పాటుపడ్డ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇన్‌చార్జులకు అభినం దనలు తెలి పారు.

## 90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కాంగ్రెస్ ఖాతాలో

టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్‌లలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే సుమారు 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించబోతోందని ఆయన కీలక జోస్యం చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టణ ఓటర్లు పట్టం కట్టారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శక పరిపాలన, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండటంతో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఓటర్లలో సానుకూల భావనను కలిగించాయని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పై ప్రజలు ఉంచిన విశ్వాసం భవిష్యత్‌లో మరింత బాధ్యతగా పని చేయాలని సూచిస్తోంది, ప్రజలు ఇచ్చిన ఈ మద్దతు మా బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ప్రతి మున్సిపాలిటీ, ప్రతి కార్పొరేషన్‌లో పారదర్శకతతో, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని, ప్రతిపక్ష పార్టీలు ప్రచారం చేసిన అసత్యాలు, అవాస్తవాలను ప్రజలు నమ్మలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి నిలబడే ప్రభుత్వమని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్ సరళిని గమనిస్తే అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో నిలవబోతోందని మహేశ్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలనకు, సంక్షేమ పథకాలకు పట్టణ ఓటర్లు మద్దతు పలికారని ఆయన వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందని, ఈ ఫలితాలతో అది నిరూపితమవుతుందని తెలిపారు.ఆరు గ్యారంటీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజల ఆదరణ చూరగొన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం సానుకూల ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జీహెచ్ఎంసీ విభజనను వ్యతిరేకిస్తున్నాం

ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. జనాభా లెక్కలకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ గ్రామాలు, వార్డుల విభజన చేయకూడదని దేశవ్యాప్తంగా రాజ్యాంగబద్ధంగా నోటిఫికేషన్ ఇచ్చారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గజ్వేల్, నల్లగొండ, హైదరాబాద్ కార్పొరేషన్లను విభజించింది. ఇది పూర్తిగా చట్టవ్యతిరేక నిర్ణయం.జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి పేర్లతో కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, 300 వార్డులు, 60 సర్కిళ్లతో నగర పాలన పునర్వ్యవస్థీకరణ చేశారు. 31 డిసెంబర్? 2025 తర్వాత ఎలాంటి మార్పులు చేయరాదని, అవసరమైతే మే 2027 వరకు వేచి చూడాలని సెన్సస్ డైరెక్టరేట్ స్పష్టంగా పేర్కొనట్లు తెలిపారు. అయిన రాష్ట్ర ప్రభుత్వం ఆ మార్గదర్శకాలను ఉల్లంఘించి ఓఆర్ఆర్‌ను సరిహద్దుగా తీసుకుంటామని చెప్పినా, కొన్ని ప్రాంతాలు ఓఆర్ఆర్ బయట, మరికొన్ని లోపల ఉంచడం జరిగింది. ఎయిర్‌పోర్టు, బీహెచ్ఈఎల్, ఇక్రిసాట్ వంటి కీలక ప్రాంతాలను జీహెచ్ఎంసీ పరిధి నుంచి మినహాయించింది. రాష్ట్రానికి జీహెచ్ఎంసీ పరిధి నుంచే సుమారు 70 శాతం ఆదాయం వస్తోంది. వాటర్ వర్క్స్ సంస్థలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆర్-ఆర్ ట్యాక్స్ పేరుతో అధిక వసూళ్లకు పాల్పడుతోందని విమర్శించారు.ఎన్వోసీలు, ల్యాండ్ పర్మిషన్లు, భూముల రిజిస్ట్రేషన్లు, ల్యాండ్ డాక్యుమెంటేషన్ వంటి మార్పుల కోసం కూడా తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకులకు ఆర్-ఆర్ ట్యాక్స్ చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం బెంగళూరులో ఆర్-ఆర్ ట్యాక్స్ 12 శాతం వసూలు చేస్తే, తెలంగాణలో 30 శాతం వరకు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మూసీ ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ చెబుతోందని తాము కూడా మూసీ శుద్ధి కోరుకుంటున్నామన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల్లో సరైన వసతులే లేవు, 50 శాతం సిబ్బంది కొరత ఉంది, సానిటేషన్ తూతూమంత్రంగా జరుగుతోంది. ఆదాయం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోంది. ఆర్-ఆర్ ట్యాక్స్ వసూళ్లు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. మున్సిపల్?ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని ఇది మక్తల్‌కే పరిమితం కాలేదు.తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఇదే విధానాన్ని అనుసరించిందన్నారు. బహిరంగంగా, పోలీసుల సమక్షంలోనే, పోలింగ్ బూత్‌ల లోపల బయటా విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ చేసింది. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్, పోలీసుల నుంచి ఎలాంటి స్పందన లేదు. రాష్ట్రంలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఉన్నదా అనే అనుమానం కలుగుతోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ డబ్బు రాజకీయాలనే నమ్ముకుని ఎన్నికల్లో పాల్గొన్నాయి. ప్రజల్లో ప్రచారానికి వెళ్లినప్పుడు కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై ఆదరణ లేకపోవడం స్పష్టంగా కనిపించడంతో, చివరికి డబ్బు, దౌర్జన్యాల ఆధారంగా ఎన్నికలను ప్రభావితం చేయాలని ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితాలను సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్‌ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ పట్టును కోల్పోతామనే భయంతోనే ఈ అరాచకాలకు పాల్పడింది. పోలింగ్ రోజున కూడా అనేక కేంద్రాల్లో బిజెపి కార్యకర్తలపై దాడులు చేసి, పోలింగ్ సెంటర్ల వద్ద నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ మా కార్యకర్తలు వెనుకడుగు వేయకుండా ధైర్యంగా నిలబడ్డారు. డబ్బు, అధికారబలం, అధికార మదంతో గెలవాలని ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య పాఠం చెప్పక తప్పదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అనేక స్థానాల్లో ఓటమి తప్పదని, బీఆర్ఎస్ పార్టీ కూడా అరకొర తప్పితే గెలిచేదేమీ లేదు. పోలీసులను అడ్డుపెట్టుకుని బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తే సహించబోమని మాకార్యకర్తలు ప్రతిఘటించి, ఎదురుతిరిగితే పరిస్థితులు దారుణంగా ఉంటాయని హెచ్చరించారు.

# దద్దుగుల గ్రామంలో అగ్నిప్రమాదం పూరి ఇల్లు దగ్ధం

15 లక్షల ఆస్తి నష్టం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు పంచాయతీ శివారు దద్దుగుల గ్రామంలో అగ్ని ప్రమాదం వలన పూరి ఇల్లు దగ్నం గురువారం దద్దుకుల గ్రామంలో ఫంక్షన్ జరుగుతుండడంతో గ్రామస్తులు ఫంక్షన్లో ఉండటంవల్ల పక్క వీధిలో గ్యాస్ లీక్ అయ్యి ఏడు ఇల్లు దగ్నమయ్యాయి గొల్లపల్లి దేవుడు పలువురు ఇల్లు కాళీ బియ్యం ఇంటిలో సామాగ్రి బట్టలు విలువైన సర్టిఫికెట్లు తోపాటు నగదు దగనమయ్యాయి ప్రమాదాన్ని చూసిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు

# కోనేటి నాగేష్.అంకమ్మ. కుటుంబాలను పరామర్శించిన జిల్లా కలెక్టర్.వి వినోద్ కుమార్





**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్. రాంబాబు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని( గిరిజన)యానాదుల యూత్ ఫెడరేషన్ చొరవతో బాపట్ల జిల్లా,చెరుకుపల్లి మండలం,అరుంబాక పంచాయితీ,కామినేనివారిపాలెం కాలువ కట్టమీద ఉన్న యానాది కుటుంబాలను కలిసిన బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఈమధ్య రోడ్డు ప్రమాదంలో మరణించిన కోనేటి నాగేష్,అంకమ్మ కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి బాపట్ల గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులుగారు మరియు రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఆ కాలువ కట్టమీద మీద ఉన్నటువంటి 10 యానాది కుటుంబాలకు నిత్యవసర సరుకులు,దుప్పట్లు,ఇంటి మీద కప్పుకునే పట్టాలు మరియు వంట సామాగ్రి వగైరా బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారి చేతులమీదుగా అందించడం జరిగినది అలాగే జిల్లాలోని అన్ని మండలాల వారిగా ఉన్నటువంటి యానాది కుటుంబాలు వారి యొక్క సమస్యలు ముఖ్యంగా ఆధార్ కార్డు లేని ప్రతి ఒక్కరు కూడా ఆధార్ కార్డు ఇప్పించే కార్యక్రమాన్ని చేయవలసినదిగా డిటిడబ్ల్యుఓ మరియు ఆర్డిఓ గార్లకు చెబుతూ యానాదుల యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ అయినటువంటి నన్ను కూడా ఈ కార్యక్రమంలోభాగస్వామ్యులు అవ్వాలని చెప్పగా నా బాధ్యతగా భావించి పనిచేస్తానని చెప్పడం జరిగినది అలాగే ఈ కార్యక్రమం జరగడానికి కారణమైన ముఖ్యులు బాపట్ల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులు గారికి,రెడ్ క్రాస్.సంస్థ వారికి,మమ్ములను గుర్తించి మా కోసం వచ్చి అండగా నిలబడిన బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి మరియు జిల్లా మండల అధికారులకు ఆర్డీవో రామలక్ష్మి. తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, మరియు యానాదులు యూత్ ఫెడరేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపినారు.

# రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో కొత్తూరు సెంటర్ విద్యార్థుల ప్రతిభ.



**ఆలమూరు, ఫిబ్రవరి 12(అఖండ భూమి న్యూస్):** ఈనెల 8వ తేదీన తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం ఆర్.ఆర్.బిహెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల విజేతల వివరాలు బ్లూ బెల్ట్ ఏ విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్, గోల్డ్ మెడల్ బ్లూ బెల్ట్ బి విభాగంలో గుత్తుల షణ్ముఖ, సిల్వర్ మెడల్, ఎల్లో బెల్ట్ బి విభాగంలో కోడూరి శ్రీ ఉదయ కృష్ణ దుర్గ సాకేత్ గోల్డ్ మెడల్ సాధించగా అదేవిధంగా ఇటీవల కాకినాడలో జరిగిన కరాటే టైక్వాండో బ్రౌన్ బెల్ట్ ఏ భాగంలో బుంగ అశ్విన్ గోల్డ్ మెడల్, సి విభాగంలో గెద్దాడ మనస్వి సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ మెరిపే సత్య కాంత్ తెలిపారు, విజయాలు సాధించిన విద్యార్థులను గురువారం నాడు స్థానిక కొత్తూరు సెంటర్ కరాటే అకాడమీలో టైక్వాండో విజేతలను మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు కరాటే, కుంగ్ ఫూ, తైక్వాండో, బాక్సింగ్ వంటి మార్షల్ ఆర్ట్స్ కళలను నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులు, కోచ్ సత్యకాంత్, గెద్దాడ ప్రసాద్, పెయ్యల సత్యనారాయణ, పాల్గొన్నారు. విద్యార్థులను సీనియర్ కోచ్ లక్ష్మి, సందీప్ కిరణ్, మాస్టర్ వెంకటలక్ష్మి తదితరులు అభినందించారు.


# నాతవరంలో జనసేన జనవాణి కార్యక్రమం



9. వినతులు స్వీకరణ

**ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర హాజరై వినతులు స్వీకరించారు మండలంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు మొత్తం 8. వినతులు అందినట్లు సూర్యచంద్ర తెలిపారు భూ వివాదాలు పింఛన్లు విద్యుత్ సరఫరా తదితర సంస్థలపై ఫిర్యాదు లు వచ్చినట్లు ఆయన తెలిపారు చెర్లపాలెం గ్రామానికి చెందిన రాజాన పోతురాజు తన కుటుంబానికి సంబంధించిన భూ వివాదంపై ఫిర్యాదు చేశారు తన తమ్ముడు కుమారుడు రాజాన నాగేశ్వరరావు లక్ష్మీపురం గ్రామంలో సర్వే నెంబరు 137. ఒకటి లో 46 సెంట్లు భూమిని తన నలుగురు అన్నదమ్ములకు తెలియకుండా రహస్యంగా రిజిస్ట్రేషన్ చేసుకుని తమను ఇళ్లలోకి వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు నాతవరం తాసిల్దార్ గారికి తెలియజేయడం జరిగిందని వాటిపై చర్యలు చేపడతామని తాసిల్దారు తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్ మాకిరెడ్డి వెంకటరమణ అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్నా ,-రామారావు



**పుల్లల చెరువు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతానికి పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,మేడికొండ రామారావు తనవంతు సహకారం అందిస్తున్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలకు అనుగుణంగా విద్యార్థులకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఆ సమయంలో విద్యార్థులు అలసటకు లోనుకాకుండా, చదువుపై పూర్తి ఏకాగ్రతతో ఉండాలంటే పౌష్టికాహారం అవసరమని తనవంతు సహకారం తో పిల్లలకు స్నాక్స్అందించారు. పది రోజుల పాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తానని ఈసందర్భంగా మేడికొండ రామారావు తెలిజేశారు.

# వెలుగు పథకం ద్వారా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఎంబి పట్నం గ్రామపంచాయతీలో ఏ శరభవరం గ్రామంలో వెలుగు పథకం ద్వారా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని గురువారం తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంక సత్తిబాబు గాలి శివకు ఒక్కొక్కరికి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహణకు 35 వేల రూపాయలు విలువగల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహించుకునే బండి మరియు 15 వేల రూపాయలు విలువ గల సామాన్లను అందజేయడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకొని వ్యాపార అభివృద్ధికి వెలుగు పథకం తోడ్పాటు ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ సత్య శ్రీనివాస్ వెలుగు ఏపీఎం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వెలుగు జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కోరుమిల్లి మణి డి. ఎర్రవరం సర్పంచ్ ఇనుపసప్పల సత్యవతి వర్రీ చరణ్ విష్ణుమూర్తి చింతలపూడి సాంబమూర్తి గాడి వీరన్న వై శ్రీను గ్రామ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమ్మె విజయవంతం



**జి మడుగుల. ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** లేబర్ కోడ్ రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూదేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో జి మాడుగుల మండల కేంద్రంలో రామాలయం వీధి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరాశన తెలియజేయడం జరిగింది. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు మత్స్యలింగం అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్నపడాల్ పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం29 కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి ఉక్కుపాదంతో అణిచివేస్తున్నదని కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయడానికి చట్టం అడ్డు తొలగించుకోవడానికి పథకం పేరుతో ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఉపాధి హామీకి ఇచ్చేవారని ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం విడుదల చేస్తుందని 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని తీసుకువచ్చిన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికుల హక్కులు చట్టాలు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో ఆదివాసీ 5 షెడ్యూల్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ చట్టం చేసి ఆదివాసి జాబ్ క్యాలండర్ ప్రకటించి ఆదివాసీ లకు ప్రత్యేక డిఎస్సి అమలు చేసి ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, స్కీమ్ వర్కర్లు అంగన్వాడీ, ఆశా, వీఓఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని 12 గంటలు పని దినం రద్దు చేయాలని 8 గంటల పని దినాలు కొనసాగించి నరేంద్ర మోడీ తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివో ఏల సంఘం నాయకులు దేవి నాయుడు అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు మోదకొండమ్మ, వరలమ్మ, రాజేశ్వరి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ,పూజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత భూముల సర్వే త్వరలోనే ప్రారంభం

తహసీల్దార్ మురళీబాబు వెల్లడి.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కొంతకాలంగా వెనుకబడి ఉన్న భూముల సర్వే నిర్వహణ ను త్వరలోనే ప్రారంభించుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు కొయ్యూరు తహసీల్దార్ మురళీ బాబు తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం కలిసిన విలేకర్లుతో ఆయన మాట్లాడారు. మండల పరిధిలో దాదాపు భూముల రీ సర్వే పూర్తి చేసినప్పటికీ రెండవ విడత చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఇప్పటికే పంచాయితీ ల వారీగా సమీక్ష చేసినట్టు ఆయన తెలిపారు. మండలంలో ఈ రీ సర్వే పుట్టకోట లో 19 మందికి మార్చిలో పట్టాలు ఇచ్చుటకు, పి. ఎల్. కొత్తూరు లో ఏప్రిల్ లో మరో 19 మందికి పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం చేసినట్టు తెలిపారు. కాట్రగడ్డ , కొండసంత, పుట్టకోట, రామన్నపాలెం, రామాపురం టెంకల పనుకు వంటి మరో 6 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అందించే ఐవి మర్ ఎఫ్ ప్రభుత్వ పథకాల పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. మండల తహసీల్దార్ కార్యాలయం లో ఇక నుంచి ప్రతి గురువారం భూములపై ఉన్న ల్యాండ్ డిస్ప్యూట్ (భూ వివాదాలు) కేసులు పై ఎంపీడీవో,తహసీల్దార్ మరియూ స్థానిక ఎస్ ఎస్ వంటి అధికార్ల తో కూడిన కమిటీ తో ప్రతి గురువారం నాడు తహసీల్దార్ కార్యాలయం లో వీటిపై సమీక్షించి పరిష్కార మార్గం ద్వారా సెటిల్ చేయుటకు నిర్ణయం చేసినట్టు తహసీల్దార్ మురళీ బాబు తెలిపారు.ఈ కమిటీ సమావేశంలో భూ వివాదా కేసులు త్వరితంగా సాలువు చేయుట వీలవుతుందని తెలిపారు. మండలంలో ఉన్న 33 పంచాయితీ ల్లో 146 గ్రామాల ప్రజలకు ప్రతి నెల అందించే నిత్యావసర సరుకులు పంపిణీ దిగువ నున్న కృష్ణాదేవిపేట ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి సరఫరా చేయటం ద్వారా చాలా గ్రామాల్లో ప్రజలకు సకాలంలో పూర్తి స్థాయిలో సరుకులు పంపిణీ చేయలేక పోతున్న పరిస్థితి ఉన్నట్టు తెలిపారు. దీని వల్ల సుదూర ప్రాంతాలైన యూ. చిడిపాలెం, మఠంభీమవరం, ఇంకా అనేక కొండపై నున్న మారుమూల గ్రామాల్లో గిరిజనులకు సరుకులు చేరటం ఆలస్యం అవుతుందనే మాట వస్తున్న నేపథ్యంలో ఈ సమస్య ను పరిష్కారం కోసం దగ్గరలో ఉన్న మండల కేంద్రము లో మరొక స్టాక్ పాయింట్ కల్పించే అంశాన్ని జిల్లా కలెక్టర్ మరియు సంబధిత ఉన్నతాధీకార్లు దృష్టికి తెలియజేయనున్నట్టు తహసీల్దార్ మురళీబాబు తెలియజేసారు.

# కార్మికుల ద్రోహి నరేంద్ర మోడీ..!!

4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యేంతవరకు పోరాడుతాం..!! సి.ఐ.టి.యు, నందికొట్కూరు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఇంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం వచ్చినప్పటి నుండి కార్మికులపై కక్ష సాధింపు చేస్తూ కార్పొరేట్లకు ఊడియం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ కార్మికుల ద్రోహి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు అన్నారు.గురువారం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటు పరం ఉపసంహరించుకోవాలని,ఉపాధి హామీ చట్టాన్ని యధా విధంగా కొనసాగించాలని,ఉద్యోగ కార్మికులకు భద్రత కల్పించాలని, నరేంద్ర మోడీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక కొత్త బస్టాండ్ నుండి ర్యాలీగా కార్మికులు కదం తొక్కుతూ 4 లేబర్ కోడులు రద్దు చేసే వరకు పోరాడుతామని కార్మికులు కన్నీర చేసి పటేల్ సెంటర్ చేరుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.యు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.పకిరిసాహెబ్,బెస్తరాజు,ఎం.కర్ణ,మాట్లాడుతూ,దశాబ్ద కాలంనాటి నుండి కార్మికులు పోరాడి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న 29 చట్టాలను నరేంద్ర మోడీ 4 లేబర్ కోడులుగా విభజించి యజమానులకు అనుకూలం చేసి కార్మికులను బానిసలుగా చేయడానికి నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారు.4 లేబర్ కోడ్ లు అయితే పని గంటలు పెరుగుతాయని,పని భారం పెరుగుతుందని,కనీస వేతనాలు అమలు కావని,కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, మహిళలకు రక్షణ లేకుండా పోతున్నారు.ఈ 4 లేబర్ కోడులు రద్దు అయ్యేంతవరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం ప్రజాసంఘాల నాయకులు,వెంకటేశ్వర్లు,సి.నాగన్న,తారేష్ రెడ్డి,లక్ష్మన్న,శేఖర్,ఎస్.ఉస్మాను,అంగన్వాడి వర్కర్ సీనియర్ నాయకులు డి.మదర్బి,కృషిద్బి,సాజిదా,లక్ష్మీ ప్రసన్న,పద్మావతి,ఆశ వర్కర్స్ నాయకులు,నజీర్నిశ,సావిత్రి,మున్సిపల్ వర్కర్స్ నాయకుల ఎస్.బషీద్,నాగన్న,ప్రతాప్,వి.వో.ఏ సంఘం నాయకులు పుల్లంరాజు,ఈశ్వరమ్మ,గంధం,హుస్సేన్,అమ్మ,మద్దమ్మా,బిరమ్మ,శ్రీని వాసులు,రామ్ రెడ్డి,మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు చెర్ల.గాబ్రియల్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి

కొయ్యూరులో దేశవ్యాప్త సమ్మె విజయవంతం

సిఐటియు నాయకులు ఎస్ సూరిబాబు






**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే లేబర్ కోడులను రద్దు చేయాలని సిఐటియు నాయకులు ఎస్ సూరిబాబు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కొయ్యూరులో సమ్మె నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికే లేబర్ పోడ్లను అమలు చేయడం వల్ల కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని కార్మికులు కు ధర్నాలు సమ్మెలు చేసి మాట్లాడే హక్కు కోల్పోయారని లేబర్ పోడు అమలు చేయడం వలన కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి అవకాశం ఉందన్నారు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ సిహెచ్డబ్ల్యు మిడ్ డే మీల్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చే వ్యక్తి చాకిరి చేయించి తక్కువ వేతనాలు ఇస్తున్నారు అన్నారు వారందరికీ కనీస వేతనాలు అమలు చేయడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వలేదని సుప్రీంకోర్టు ఇంటర్నేషనల్ లేబర్ కోర్టు ఆర్థిక కమిటీ ఆదేశాలు ఉన్నప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని విమర్శించారు స్కీం వర్కర్లు అందరికీ కనీస వేతనాలు 26000 చెల్లించాలని జీవితంలో సగం రిటైర్మెంట్ కి పెన్షన్ ఇవ్వాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని స్కీం వర్కర్లకి అమలు చేయాలన్నారు సిహెచ్డబ్ల్యులు ను ఆశ వర్కర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కారణంగా రూపొందిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు విబిజి రాంజీ పథకం గా పేరు మార్చడం అవసరం ఏముందని అన్నారు. జాతిపిత స్వతంత్రం తెచ్చిన గాంధీ పేరు మీద ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మార్చవలసిన అవసరం ఏముందని ఉపాధి హామీ పథకాన్ని నిర్వేదం చేయాలని కొత్త పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని విమర్శించారు కొత్త చట్టాన్ని రద్దు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు కొత్త చట్టాన్ని రద్దుచేసి పాత చట్టమే ఉంచాలని అలా కాకుంటే ప్రజలు పని హక్కు కోల్పోతారని తెలిపారు కార్మికులు కర్షకులు అందరూ ఐక్యమత్యమై పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని కార్మికులందరూ గమనించాలని పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో వీటన్నిటిపై పోరాటాలు ఉధృతం చేస్తామని కార్మికులందరూ ఐకమత్యంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తులబడ ప్రసాదు బొంజన్న అంగన్వాడి నాయకులు అచ్చి అమ్మ ముత్యాలమ్మ అన్నపూర్ణ మినీ ఆశా కార్యకర్త అచ్చియమ్మ తదితరులు పాల్గొన్నారు

# బ్రాందీ షాపుల కొరకు దరఖాస్తులు..!!

జఫ్రుల్లా..ప్రోహిబి షన్ అండ్ ఎక్సైజ్, సబ్ ఇన్స్పెక్టర్, నందికొట్కూరు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు గీత కులాలా బ్రాందీ షాప్ కు గజెట్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నందికొట్కూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జఫ్రుల్లా మాట్లాడుతూ నందికొట్కూరు స్టేషన్ పరిధి లోని పగిద్యాల మండలం లో గీత కులాల బ్రాంది షాప్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి అన్నారు.ఇది గౌడ కులస్థులకు రీజర్వు చేసి ఉన్నారు.కావున గౌడ కులస్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొ వలెను అన్నారు.చివరి తేది 21.02.226 సాయంత్రం 5.00 గంటల లోపల నందికొట్కూరు స్టేషన్ లో లేదా నంద్యాల జిల్లా పరిధి లోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో ఎక్కడైనా దరఖాస్తూ చేయవచ్చు అన్నారు.నంద్యాల జిల్లా కలెక్టర్ వారి సమక్షం లో 23.02.2026 ఉదయం 8.00 వి.సి.హాల్ కలెక్టర్ ఆఫీస్ నంద్యాలలో లాటరీ తీయ బడును అన్నారు.ఆసక్తి గలవారు అందరూ తప్పకుండా దరఖాస్తూ చేసో వలసింది తెలియజేయడం జరిగింది.

# ఈనెల 21న మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో జెడివి ప్రసాద్




**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 21న మండల సర్వసభ్య సమావేశం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి జెడివి ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎంపీడీవో జెడివి ప్రసాద్ మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షుడు బడుగు రమేష్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి మండలంలో ఉన్న 33 పంచాయతీల సర్పంచులు ఎంపిటీసీలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు అలాగే మండలంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు వారి యొక్క నివేదికలతో హాజరుకావాలని ఎవరైనా హాజరు కాకపోయినట్లయితే వారి సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఎంపీడీవో జెడివి ప్రసాద్ తెలిపారు

# నెక్కంటి కుటుంబ సభ్యులను పరామర్శించిన బండారు శ్రీనివాస్



**ఆలమూరు, ఫిబ్రవరి 12(అఖండ భూమి న్యూస్):** ఉభయగోదావరి జిల్లాల గోదావరి డైరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి ఆదినారాయణ మృతి పట్ల కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఆలమూరులోని నెక్కంటి స్వగృహానికి విచ్చేసి ఆదినారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుమారులు శ్రీనివాస్, ఆనంద్ లను పరామర్శించి ఓదార్చారు. బండారు శ్రీనివాస్ వెంట ఆలమూరు, పిఏసిఎస్ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ కుమార్, నల్లా వెంకన్న,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, జనసేన పార్టీ నాయకులు సిరిగినేడి పట్టాభి, చల్లా వెంకటేశ్వరరావు, డిపి రావు, ఎలుగుబంటి కనకయ్య, రాజాని సుబ్రహ్మణ్యం, సామంతుల నాని, పారాబత్తుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ కోర్సులు..!! ప్రిన్సిపాల్ కే.రంగముని..



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్)** నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ప్రధాన మంత్రీ కౌశల్ వికాస్ యోజన (పీ.ఎం.కే.వీ.వై) సంయుక్త ఆధ్వర్యంలో సెక్యూరిటీ ఎనాలిస్ట్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇస్తామని కళాశాల ప్రిన్సిపల్ కె.రంగముని గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.సెక్యూరిటీ ఎనాలిస్ట్ కోర్సుకు డిగ్రీ,బీటెక్ లేదా డిప్లొమా లో కంప్యూటరు కోర్సు కలిగిన విద్యార్థులకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.కోర్సు పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వంతో గుర్తింపుతో కూడిన సర్టిఫికెట్ ఇస్తామని,శిక్షణ అనంతరము ఉత్తీర్ణత సాధించిన వారికి ఆయా కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు.యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫిబ్రవరి 20 వ తేదీ లోపు అర్హత కలిగిన యువతీ యువకులు కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్ ను సంప్రదించాలి అన్నారు.ఇతర వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సి.వెంకటరమణ సెల్..9154830286 ను సంప్రదించాలి.

## యర్రగొండపాలెంలో సార్వత్రిక సమ్మె విజయవంతం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, రైతు, విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మె సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలో విజయవంతమైంది. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు చేతిలో కీలుబొమ్మగా మరి కార్మికులు, రైతుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నేతలు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా విస్తృత మద్దతుతో సార్వత్రిక సమ్మె విజయవంతమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వై వెంకట శివయ్య, గంగపాలెం శాఖ కార్యదర్శి మొగిలి వెంకటేశ్వర్లు, ఏఐటియుసి ఆవుల యోగయ్య, మహిళా సంఘం కార్యదర్శి రవణమ్మ, విశ్వకర్మ కార్పెంటర్ యూనియన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘీభావం.



**గోకవరం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు ఆర్టీసీ గోకవరం డిపో లో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మరియు సభ్యులు ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుచున్న సార్వత్రిక సమ్మె కు మద్దతుగా సంఘీభావం తెలుపుతూ ఉదయం ఫస్ట్ డ్యూటీ నుంచి రెడ్ బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరుకావడం,మరియు బోజన విరామ సమయంలో డిపో గేట్ ముందు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో కమిటీ నాయకులు మాట్లాడుతూ - కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలను కుంటున్న నాలుగు లేబర్ కోడ్ బిల్లులను రద్దు చేయాలని, అలాగే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుకరణ ఆపాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, అలాగే ఆర్టీసీలో ఉన్న 12 డిపోలను ప్రైవేటుపరం చేయుటకు అమలు చేస్తున్న జీవోలను ఆపాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజున ప్రతి డిపోలోను భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కిరెడ్డి కృష్ణ, జిల్లా నాయకులు కవల రామకృష్ణ, డిపో సీనియర్ నాయకులు ప్రగడ ప్రసాద్, డిపో జాయింట్ సెక్రటరీ చీకట్ల వెంకటేష్, డిపో కోశాధికారి అల్లాడి వెంకన్న, డిపో అదనపు కార్యదర్శి ఎస్ ఆర్ కే దొర, గ్యారేజ్ కార్యదర్శి దేముడు శ్రీను మరియు యూనియన్ సభ్యులు పాల్గొని గేట్ మీటింగ్ జయప్రదం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం

జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగంపేట ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అత్యవసర వైద్య ఖర్చులకు, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సల కోసం ఎదురవుతున్న ఆర్థిక బాధలను తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించాలని జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్నామని పేదవారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, పిట్ట అరుణ్, మారిశెట్టి రాధా, ఉండవల్లి చందు, గండే చినరాజు, కొత్తపల్లి సత్యనారాయణ నలమాటి ఆనంద్, నాని రాజు, ఆయిల్ స్వామి, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

## నేటి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు రెండో దశ ధర్నాను జయప్రదం చేయండి

ఎస్ టి యు మార్కాపురం జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఎస్ టి యు మార్కాపురం జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం శాఖ పిలుపుమేరకు రెండవ దశ లో భాగంగా నేడు మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయం జయప్రదం చేయవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ పిలుపునివ్వడం అయినది మేనిఫెస్టో ఇచ్చిన హామీలను ప్రభుత్వము స్పందించి వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడమైనది 30 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి కమిషనర్ నియమించాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని సరెండర్ లీవ్ బకాయిలను మంజూరు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకొని రావాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం అయినది ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డి రామదాసు రాష్ట్ర కౌన్సిలర్ ఎం పూర్ణయ్య జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి డి తిరుపతి నాయక్ తావూరియా నాయక్ లక్ష్మీనారాయణ మురళి గోపాల్ జీ వెంకటేశ్వర్లు పార్థసారథి శ్రీనివాస్ రెడ్డి జీవీ నరసయ్య రవీంద్ర ఆంజనేయులు రాములు నాయక్ చెన్నకేశవులు ఎస్ కే కలాం సతీష్ తదితర ఉపాధ్యాయులు ఎస్టియు బాధ్యులు పాల్గొనడం అయినది.

## పశువులు మృతి... పట్టించుకొని పశు వైద్య సిబ్బంది .

**జి.మాడుగుల, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని కుంబిడిసింగి పంచాయతీ గుర్రాయి గ్రామంలో పశువులు వ్యాధులతో మృత్యువాత పడుతున్న ఘటనలు గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. వ్యవసాయానికి తోడుగా ఉన్న పశువులు ఒక్కొక్కటిగా మృతి చెందుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గత కొద్ది రోజులుగా గేదెలు, ఆవులు ఆకస్మికంగా అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పశువులకు జ్వరం, నోరు నురగ రావడం, ఆహారం తినకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నప్పటికీ, పశు వైద్య సిబ్బంది గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించడం లేదని ఆరోపిస్తున్నారు. సమాచారం ఇచ్చినా స్పందన లేదని, కనీసం పరిశీలన కూడా చేయలేదని స్థానిక సర్పంచ్ కృష్ణమూర్తి తెలిపారు. వ్యవసాయం సాగించేందుకు పశువులే ప్రధాన ఆధారం కావడంతో వాటి మృతి రైతుల కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని గ్రామస్తులు తెలిపారు. పశువుల మృతితో పాల ఆదాయం తగ్గిపోవడంతో పాటు, సాగు పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికే పంటలపై పెట్టుబడులు పెట్టిన రైతులు, పశువుల నష్టంతో మరింత ఆర్థిక భారం పడుతోందని వాపోతున్నారు. గ్రామంలో వ్యాధులు ఇతర పశువులకు వ్యాపించే ప్రమాదం ఉన్నందున తక్షణమే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, టీకాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మృతి చెందిన పశువులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని సమీక్షించి, తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కృష్ణమూర్తి, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే సత్యప్రభ ధ్యేయం బద్ది మణి రామారావు





**శంఖవరం, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** పత్తిపాడు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా నిరంతరం కృషి చేస్తున్నారని ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు పేర్కొన్నారు. మండలంలోని నెల్లిపూడి గ్రామంలో తన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సదుపాయాలు, కాల్వలు, విద్యుత్ సదుపాయాలు, సిమెంట్ రోడ్లు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఎమ్మెల్యే సత్యప్రభ రాజా చొరవతో ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో నెల్లిపూడి గ్రామం నుండి కొంతంగి, జగ్గంపేట వయా శంఖవరం వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర నాలుగు కోట్ల 7 లక్షల రూపాయల వ్యయంతో తారు రహదారి మంజూరు కావడం నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ రహదారి పూర్తయితే గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు అందరికీ ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బద్ది మణి రామారావు పేర్కొన్నారు. ఏ గ్రామం నుండి సమస్య వచ్చినా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా వినిపించి వాటికి తక్షణ పరిష్కారం చూపడం ఆమె ప్రత్యేకత అని కొనియాడారు.అలాగే భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. రహదారులు, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పత్తిపాడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బద్ది రమణ, మండల ఉపాధ్యక్షులు ఓలేటి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గోవిందు, నీటి సంఘం అధ్యక్షులు లావరాజు, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బద్దె రామకృష్ణ,బీజేపీ నాయకులు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు విఓఏల సంపూర్ణ మద్దతు

శంఖవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

లేబర్ కోడ్స్ రద్దు -- కనీస వేతనాలు -- ఉద్యోగ భద్రత ప్రధాన డిమాండ్లు



**శంఖవరం, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా శంఖవరం మండల విఓఏలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా విఓఏలు పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకింగ్ సేవలు, స్త్రీనిధి రుణాల పర్యవేక్షణ, మహిళా మార్టుల నిర్వహణ, స్వావలంబన పథకాల అమలు వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, భద్రతా సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి సేవా నియమాలను స్పష్టత చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, ప్రజాసంపదను కాపాడాలని కోరారు. విఓఏలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విధుల నిర్వహణకు అవసరమైన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు అందించి రీచార్జ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అక్రమ తొలగింపులు, రాజకీయ వేదింపులు నిలిపివేయాలని, మహిళా మార్టుల్లో పొదుపు మహిళలు పెట్టిన పెట్టుబడులను తిరిగి సభ్యులకు చెల్లించాలని, స్వావలంబన అమౌంట్‌ను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం లేకుండా అధిక పనిభారం మోస్తున్న విఓఏలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో మండలానికి చెందిన విఓఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని సంఘ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నుండి జీ బుల్లెమ్మ,వై ఆశాజ్యోతి, ఆశ వర్కర్స్ లీడర్స్ పి మంగా,జి నూకరత్నం, వివో ఏ లీడర్స్ డి రత్నం,టీ మణి, మిడ్ డే మీల్ లీడర్స్ కె సింహాద్రి, దారాలమ్మ పాల్గొన్నారు.

## వైద్య సంస్థల్లో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయండి..!!

నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అన్ని స్వయం ప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయాలని,ఈ ధీర్గకాలిక సమస్యను పరిష్కరిండానికి పారదర్శక అంతర్ - సంస్థాగత బదిలీ విధానం ఏర్పాటు చేయాలని గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి లోక్‌సభలో జీరో అవర్‌లో పార్లమెంట్ దృష్టికి తెచ్చారు.లోక్ సభలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి వైద్య సంస్థలలో పనిచేస్తున్న ఆరోగ్య సంరక్షణ నిపుణులకు,ముఖ్యంగా మహిళలకు,ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం లేకపోవడం బాధేస్తోందని అన్నారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డాప్ట్) మార్గదర్శకాలు ఉన్నప్పటికీ,ఉమ్మడి విధానం లేకపోవడం వల్ల చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి తమ జీవిత భాగస్వాముల నుండి విడివిడిగా జీవించాల్సి వచ్చిందని,దీనివల్ల రాజీనామాలు,వృత్తిపరమైన అస్థిరత,పరోక్ష లింగ వివక్షకు దారితీసిందని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి లోక్ సభ దృష్టికి తెచ్చారు.కేంద్ర ప్రభుత్వాన్ని అన్ని స్వయంప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానాన్ని అమలు చేయాలని,ఈ దీర్ఘకాలిక కష్టాన్ని పరిష్కరించడానికి పారదర్శక అంతర్-సంస్థాగత బదిలీ విధానాన్ని ఏర్పాటు చేయాలని లోక్ సభలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కోరారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ..





**శ్రీశైలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యాలను మరియు బందోబస్తు ఏర్పాట్ల గురించి తెలుసుకునేందుకు శ్రీశైల క్షేత్రం నందు లడ్డు కౌంటర్, శివాజీ గోపురం, అమ్మవారి దేవాలయం, గుడి లోపలి ప్రదేశంలోనే వివిధ ప్రాంతాలు, నాగుల కట్ట, చంద్రావతి కళ్యాణ మండపం, ఎగ్జిట్ ఎంట్రన్స్, హరిహరరాయ గోపురం,మొదలగు ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## ప్రత్తిపాడు మండలంలో పలువురిని పరామర్శించిన చేసిన మురళీ కృష్ణంరాజు

కాకినాడ నాగాయమ్మ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం





**ప్రత్తిపాడు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కష్టంలో ఉన్న నిరుపేదలకు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,వైసీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన కాకినాడ నాగాయమ్మ ఇటీవల అకాల మరణం చెందతో విషయం తెలుసుకున్న ముదునూరి గురువారం నాగయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5000 ఆర్థిక సాయం అందించారు.అలాగే ఒమ్మంగి గ్రామానికి చెందిన కరణం నాగమణి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ధర్మవరం గ్రామానికి చెందిన బావిశెట్టి రాఘవ,బొల్లు రాజేష్ రోడ్డు ప్రమాదంలో...

## ఆర్థిక అవగాహనతోనే బలమైన సమాజ నిర్మాణం






**శంఖవరం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రజల్లో ఆర్థిక జాగృతి పెంపొందించడమే లక్ష్యంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (=దీ×) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్--2026 కార్యక్రమం భాగంగా తునిలోని ఏపీఎం కార్యాలయంలో బ్యాంక్ కరస్పాండెంట్ లతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకింగ్ వ్యవహారాలు, డిజిటల్ లావాదేవీలు, కేవైసీ ప్రాముఖ్యత, ఆర్థిక మోసాల నివారణ, పొదుపు అలవాటు, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి అంశాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రీజినల్ హెడ్ బి.జి.ఆర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో డిజిటల్ బ్యాంకింగ్ విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవైసీ విధానం ప్రతి ఖాతాదారుడికి తప్పనిసరి అని, ఆధార్, పాన్ కార్డు, మొబైల్ నంబర్ వంటి వివరాలు బ్యాంక్‌లో సరిగ్గా నమోదై ఉండాలని తెలిపారు. వివరాలు అప్డేట్ చేయకపోతే ఖాతా లావాదేవీలకు అంతరాయం కలగవచ్చని హెచ్చరించారు. ఇక డిజిటల్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ాూ,ాూవీ పిన్, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, అపరిచిత లింకులు, కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా చిన్న వయసు నుంచే పొదుపు అలవాటు పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఆర్థిక భద్రత సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, బీమా, పెన్షన్ పథకాల గురించి తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "డబ్బు సంపాదించడం ఒక విజయం అయితే, దాన్ని కాపాడుకోవడం నిజమైన జ్ఞానం" అని పేర్కొంటూ, యువత ఆర్థిక విషయాల్లో చైతన్యవంతులైతే కుటుంబాలు, సమాజం, దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రవి,ఎల్ డి ఎం సి హెచ్ ఎస్ వి ప్రసాద్, ఎఫ్ఐ శ్రీనివాస్, ఏపీఎం సత్తిబాబు, ఎఫ్ఎల్సిసి వి. శ్రీను, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రమణబాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులు శబరిమళకు ప్రయాణం





**డోన్ ప్రతినిధి గణేష్,ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలో ని తత్వమసి అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులు 41 రోజులు భక్తి శ్రద్ధలతో దీక్షని పూర్తి చెసి గురుస్వామి చేత ఇరుముడి కట్టుకొని శబరిమళకు బయలుదేరారు.ప్రతి నెల శబరిమళ అయ్యప్ప స్వామి ఆలయం 5 రోజులు వివిధ రకాల పూజలు కోసం తెరిచి ఉంటుందని గురుస్వామి తెలిపారు..

# ప్రత్తిపాడులో కార్మికుల సమ్మె జయప్రదం

**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రత్తిపాడు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్లో మానవహారం చేసి అనంతరం మెయిన్ రోడ్డు మీదగా పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, ఈ సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆర్.రామలింగేశ్వరరావు, మండల గౌరవ అధ్యక్షులు జి.ఎస్ ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎం.వి రమణ, ఎపిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సత్యనారాయణ, మండల తాలూకా నాయకులు ఆర్.రాంబాబు మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్మికులకు తీరణ అన్యాయం చేసిందని, కార్మికులకు సమస్యలు పరిష్కరించే విధంగా చట్టాలు ఉండాలని అంతే తప్పితే కార్మికుల పొట్ట కొట్టే విధానాలు కాదని ఈ సందర్భంగా వారు అన్నారు. జాతీయ కనీస వేతనం 178/-రూపాయలు నిర్ణయించడం అంటే కార్మికుల శ్రమ దోపిడీ చేయడమే అన్నారు. ఏ రంగంలో పనిచేసిన కార్మికులకైనా కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సొంత గనులు కేటాయించాలని, అలాగే రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి చట్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం



తీసుకొచ్చిన విబి-జీరాంజీ బిల్లును రద్దుచేసి 2005లోని తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి రోజుకి కూలి 600 రూపాయలు ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి రెండు వందల రోజు ఉపాధి కల్పించాలని సందర్భంగా అన్నారు. కార్మికుల లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ డిమాండ్లతో ఈ సమ్మె నెరవేర్చడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. బ్రిటిష్ నాటి కాలంలో పోరాడు సాధించుకున్న 8 గంటల పని చట్టాన్ని పోరాడు సాధించుకున్నామని కానీ ఈరోజు ఈ లేబర్ కోడ్స్ వల్ల 12 గంటలు చేయవలసి వస్తుందని కార్మికుడికి ఎటువంటి పని భద్రత లేకుండా పోతుందని సందర్భంగా వారు అన్నారు. ఈ





విధానాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి లేబర్ కోడ్లు నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు నిట్ల శ్రీను, శీరం సత్తిబాబు, పోసపల్లి రమణ, బి.రాంబాబు, కె సతీష్ కుమార్, జి.కామేశ్వరరావు, పి.రాజు, మరియా, సిహెచ్ భవానీ, జి.శ్రీవెంకటలక్ష్మి, పద్మ, అచ్చిరాజు, జ్యోతి, అను, దుర్గ మంగ, పార్వతి, సావిత్రి, వరలక్ష్మి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభు త్వం ,నాలుగు లేబర్ కోడ్ లను తక్షణ మే రద్దు చేయాలి

రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షు లుపి.రామచంద్రయ్య
సిపిఎం జిల్లా కార్యదర్శి గౌసుదేశాయ్.

**పత్తికొండ ఫిబ్రవరి 12 అఖండ భూమి న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న ప్ర భుత్వం కార్పొరేట్ లకు కొమ్ము కాస్తుందని, నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామ చంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ లు అన్నారు. దేశ వ్యాప్త సార్వ త్రిక సమ్మెలో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండలో గురువారం ఏఐటీయూసీ, సీఐటీయూ, వాటి అనుబంధ కార్మిక సం ఘాల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్ర హం దగ్గర ప్రధాన రహదారిలో సభ కా ర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా హాజరైన కార్మికులు, అంగన్వాడీ, ఆ యా, ఆశ, స్కీమ్, వర్కర్స్, రైతులు, కూలీ లు, ఎన్.జి.ఓ.లు ను ఉద్దేశించి పి. రా మచంద్రయ్య, గౌస్ దేశాయ్ లు మాట్లా డుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎ న్.డి.ఎ.ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించరు. దే శానికీ స్వాతంత్ర్యం రాకముందు అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను అ ర్పించి, రక్తా తర్పణం పోరాడి సాధించు కున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం ర ద్దు చేసి కార్మిక హక్కులను కాలరసిందని, కార్మికుల హక్కులను హరించి అనగ తొక్కలని నాలుగు నల్ల చట్టాలును తీ సుకురావడం చాలా దుర్మార్గం అన్నా రు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభు త్వం అదాని, అంబానీ ఇతర పెట్టుబడి దారుల, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లా భాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 2019-2020 సంవత్సరాలలో తీ సుకోని వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను కార్మికుల నెత్తిన రుద్దెందుకు ప్రయ త్నం చేస్తున్నాదని చెప్పారు. ఈ చట్టాల ను నిశితంగా పరిశీలిస్తే దేశంలోని కార్మి కవర్గాన్ని ఆధునిక బానిసలుగా తయా రు చేసేందుకే అని స్పష్టంగా తెలుస్తుం దిని తెలిపారు. ప్రజలంతా కరోనా కల్లో లంతో అల్లాడుతున్న సమయంలో కేంద్ర సర్కార్ ఈ చర్యకు పాల్పడ్డదని చెప్పా రు. కేంద్ర సర్కార్ నాలుగు లేబర్ కోడ్ ల లో ఒకటైన వేతనాలకోడ్ ను 2019 లో నే పార్లమెంట్ లో అమోదించారని తెలి పారు. మిగతా మూడు కోడ్ లు అయి నా పారిశ్రామిక సంబంధాల కోడ్, సామా జిక భద్రత కోడ్, విధి నిర్వహణలో భద్ర త, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ లను 2020లో పార్లమెంట్ లో ఎటువంటి చ ర్చకు అవకాశమివ్వకుండా, ప్రతిపక్ష పా ర్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు స భను బాయ్ కాట్ చేసిన సందర్భంలో ఏకపక్షంగా, నిరంకుశంగా అమోదించార ని అరోపించారు. లేబర్ కోడ్ ల రూపం లో కార్మికవర్గం పై సాగుతున్నదాడిని అ ర్థం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కేంద్రం గుట్టుచప్పుడు కాకుండా తెచ్చిన ఈ లే బర్ కోడ్ ల గురించి పూర్తి స్థాయిలో అ ధ్యయనం చెయ్యాల్సిన అవసరం ఉం దన్నారునాలుగు కోడ్ లలో పారిశ్రామిక సంబంధాల కోడ్ చాలా కీలకమైనది. ఈ కోడ్ "ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్"ను చట్టబద్ధం చేసిందని, దీనితో శాశ్వత ఉ ద్యోగాల వ్యవస్థ స్థానంలో తాత్కాలిక ఉద్యోగాల వ్యవస్థను నెలకొల్పటానికి బాటలు వేసింది. రెగ్యులర్ ఉద్యోగ భద్ర తకు ముప్పు తెచ్చిందన్నారు. ఈ విధా నంలోయజమాని, కార్మికుడు కుదుర్చు కున్న రాత పూర్వకమైన ఒప్పందం ప్ర కారం నిర్ణయించ బడిన కాలనికి పనిలో పెట్టుకుంటారుఅన్నారు. ఒప్పంద కాలం ముగిసిన వెంటనే ఉద్యోగం నుండి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే తొలి గించవచ్చుని, యాజమాన్యాలకు కార్మి కులను ఆధునిక బానిసలుగా ఉంచేం దుకు ఈ "ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయి మెం ట్" పద్ధతి దారి తీస్తుందని ఆవేదన వ్య క్తం చేసారు. ఈ పారిశ్రామిక సంబంధాల కోడ్ ప్రకారం సూపర్ వైజర్ గా నియ మించబడి నెలకు 18,000 రూపాయ లు జీతం దాటిన వారు కార్మిక కేటగిరి లోకి రారుఅని, అంటే వీరికి ఉన్న అనేక కార్మిక హక్కులు రద్దు చేసి యాజమా న్యలకు ప్రయోజనం చేకూర్చడమే అవు తుందన్నారు. ప్రభుత్వ రంగసంస్థలు మ రియు అనేక ప్రైవేట్ కంపెనీలలో నెలకు 18వేల కంటే ఎక్కువ జీతం పొందుతు న్న కార్మికులు చాల ఎక్కువ సంఖ్యలో ఉంటారని, వీరిని చట్ట పరిది నుండి మి నహాయించడం వలన కార్మికులకు ఉ న్న హక్కులను కోల్పోతారని, దీనితో వారి ఉద్యోగ భద్రత కూడ రద్దు అవు తుందని చెప్పారు. ఇంకా కోడ్ లో ఉన్న 10వ అధ్యయనం ప్రకారం 300గానీ, అంత కన్నా తక్కువ ఉన్న కార్మిక సంస్థ లు ప్రభుత్వ అనుమతి లేకుండా కార్మి కులను తొలిగించవచ్చు. ఇది కార్మికుల కు తీవ్రమైన అభద్రతను కల్గిస్తుంది. పా త చట్టం ప్రకారం కార్మికులు సమ్మె నోటీ సు ఇచ్చిన 14రోజులలోగా సమ్మె చె య్యకూడదు. కానీ ఈ కోడ్ ప్రకారం కా ర్మికులు సమ్మె నోటీసు ఇచ్చిన 60రోజు లలోగా సమ్మె చెయ్యకూడదు. ఇది కార్మి కుల తమ డిమాండ్లను నెరవేర్చు కోవ డానికి ఉన్న శక్తి వంతమైన సాధనాన్ని బలహీన పరచడమే అవుతుంది. ఈ కో డ్ కార్మిక యూనియన్ విషయంలో కూ డా అనేక ఆంక్షలు విధించడం జరిగింది. ట్రేడ్ యూనియన్ 1926 ప్రకారం కార్మిక యూనియన్ లో బయట వ్యక్తులు 50 శాతం మంది బయటి వ్యక్తులు ఉండవ చ్చు. కానీ ఈ కోడ్ ప్రకారం ఆఫీస్ బేరర్ల లో మూడోవంతు లేదా ఐదుగురు మా త్రమే బయటి వ్యక్తులు ఉండాలనే పరి మితులు విధించడం జరిగింది. బయటి వ్యక్తులను అయితే యాజమాన్యం బెది రించడం సాధ్యం కాదు. అందుకే పరిమి తులను విధించడం జరిగింది మొత్తంగా ఈ కోడ్ ను పరిశీలిస్తే కార్మికులకు ఉన్న కీలకమైన అన్ని హక్కులను కాలరాయ డానికి తీసుకొచ్చారని అర్థమవుతుంది


2)సామాజిక భద్రత కోడ్. సామాజిక భ ద్రత కోడ్ వలన చాలమంది కార్మికులు పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి ప్రయోజ నాలు అందే అవకాశాలు తగ్గిపోతాయి. అసంఘటీత కార్మికుల సంక్షేమం గురిం చి నిర్ధిష్టమైన పథకం కానీ అందుకు త గిన నిధుల గురించి ఈ కోడ్ లో పేర్కొన కపోవడం చాలా అన్యాయం. ఈ సామా జిక భద్రత కోడ్ ప్రకారం ప్రస్తుతం ఉన్న 10 మంది కార్మికులు ఉన్న సంస్థలను కూడ ఈపీఎఫ్ వర్తింప చెయ్యాలనే పద్ద తిని పక్కకు పెట్టి 20 అంతకుమించి ఉ న్న కార్మికులు ఉన్న సంస్థలకే ఈపీఎఫ్ వర్తింపజేయ్యాలని పేర్కొనడం వలన చాలా మంది కార్మికులు ఈపీఎఫ్ పరిధి లోకి రాకుండా పోయే ప్రమాదం ఉంది ఉద్యోగుల ప్రావీడెంట్ ఫండ్(పీఎఫ్) య జమాని, ఉద్యోగి వాటాలను 10శాతం కు తగ్గించడం వలన ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత తీసుకునే పీఎఫ్ డబ్బులు త గ్గుతాయి. ఈ సామాజిక భద్రత కోడ్ లో పేర్కొన్న అంశాలు యాజమాన్యంకు ల బ్ధి చేకూర్చి, కార్మికుడి సంక్షేమాన్ని అంద ని ద్రాక్షగా మార్చాబోతున్నాయి అని అ ర్థం అవుతుంది. 3) వేతనాల కోడ్ వేత నాలకోడ్ ను2019లోపార్లమెంట్ అ మోదించింది కానీ కనీస వేతనం నిర్ణ యించడానికి ఒక ప్రాతిపదిక కూడ లే దు. 1957 లో జరిగిన 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కుటుంబ సభ్యుల సం ఖ్య, కుటుంబ అవసరాల ప్రాతిపదికగా కనీస వేతనం నిర్ణయించే పార్ములాని సి పారసు చేసింది. 2016 నుండి అమలు లోకి వచ్చిన 7వ పే కమిషన్ ప్రకారం క నీస వేతనం18000 వేల రూపాయలు. దీనిపైన తేది 1-7-2024 నాటికీ 53 శా తం డీఏనీ కలిపితే కనీస వేతనం 27,5 40 రూపాయలు అవుతుంది. కానీ కనీ స వేతనం ఎంత ఉండాలో చెప్పేందుకు కేంద్ర సర్కార్ ఒక నిపుణల కమిటీనీ ని యమించిడం జరిగింది. జులై 2019లో ఈ కమిటీ సీఫారసు ఆధారంగా కార్మికు డికి కనీస వేతనం రోజుకు178 రూపా యలు, నెలకు 4,628 రూపాయలు మా త్రమే. ఈ మాత్రం వేతనంతో జీవించడం ఎలా సాధ్యమో పాలకవర్గాలకే తెలియా లి. పాత చట్టం ప్రకారం కార్మికుడు రోజు కు 8గంటలు పని చెయ్యాలి. ఈ కోడ్ ప్ర కారం 9గంటలు పనిచెయ్యాలి. ఇది అం తర్జాతీయ కార్మిక సంస్థ కన్వెన్షన్ లో పే ర్కొన్నవారానికి 48గంటల పని దినాల కు విరుద్ధం. ఈ లేబర్ కోడ్ లో ఉన్న అం శాలు పూర్తిగా కార్మికులను శ్రమదోపిడీకి గురించేయ్యడానికే అని అర్థం అవుతుం ది. 4) వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్స్ కోడ్ ఎక్కువ మంది కార్మికులను వృత్తి పరమైన, భద్రత ఆరో గ్యం మరియు పని పరిస్థితులకు సం బందించిన రక్షణల నుండి యాజమా న్యాలు తప్పుకోవడానికి ఈ కోడ్ అవ కాశం కల్పిస్తున్నది. ఇప్పుడున్న కాంట్రా క్టు లేబర్ చట్టం ప్రకారం 20లోపు కార్మి కులు ఉన్న కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకో వాల్సిన అవసరం లేదు. కానీ ఈ కోడ్ ప్రకారం 50






మంది లోపు ఉన్న కార్మికు లు ఉన్న కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదు. లైసెన్స్ లేని కాం ట్రాక్టర్ ను చట్టం ప్రకారం కార్మికులకుల భించే హక్కులను అమలు చెయ్యాలని డిమాండ్ చేయలేము. కాబ్బటి ఎక్కువ మంది కాంట్రాక్టు కార్మికులకి హక్కులు, ప్రయోజనాలు లభించవు. ఇప్పుడు ఉ న్న కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం రెగ్యు లర్ ఉద్యోగితో సమానంగా కాంట్రాక్టు కా ర్మికులకు సమాన వేతనం ఇవ్వాలి. కానీ ఈ కోడ్ లో దీని ప్రస్తావనే లేదు. మహి ళా కార్మికుల సంక్షేమం, రక్షణ గురించి స రైన విధానం రూపొందించలేదు. కావున ఈ కోడ్ లో పేర్కొన్న అంశాలు కార్మికుల కు ఎలాంటి ప్రయోజనాలు కల్పించ లే వు. పెట్టుబడి దారులు, కాంట్రాక్టర్ల ప్రయో జనాలు, లాభాల కోసం కార్మికవర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేం దుకు తీసుకోని వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లరద్దు చెయ్యాలని, దేశంలోని కార్మి కులు, కార్మికుల సంఘాలు చేస్తున్న ప్రతి పోరాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భా గస్వామ్యం కావాల్సిన అవసరం ఉంద ని అన్నారు. సమ్మెను ఉద్దేశించి కార్యద ర్శి ఎన్.కృష్ణయ్య, రైతు సంఘం తాలూ కా కార్యదర్శి బి సురేంద్ర కుమార్, సిపి ఐ సిపిఎం మండల కార్యదర్శులు యు. కారుమంచి, వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లా డుతూ గ్రామపంచాయతీ కార్మికులు చె త్త చెదారం మధ్య పని చేస్తూ తమ ఆ రోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శు భ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరి ష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా ప్రభుత్వం పనులు చేయించుకుంటుం దని అన్నారు. గ్రామపంచాయతీ కార్మి కులకు ప్రతి నెల నెల జీతం చెల్లించుట కు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయిం చాలని అదేవిధంగా సమాన పనికి స మాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల చట్టాన్ని అమలు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈ ఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పిం చాలని పదవి విరమణ బెనిఫిట్ కింద5 లక్షలు ఇవ్వాలని అదేవిధంగా కార్మికు లు పదవి విరమణ పొందిన, మరణించి న వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అ వకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలం పాటు పోరాటం చేసి సా ధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు తీసుకురావటానికి తీవ్రం గా వ్యతిరేకించారు కార్మికులు రోజు 8 గంటల పని దినాన్ని 12 గంటలు చేయ డాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు ఉన్న చట్టాలను యధావిధిగా ఉంచాల ని గత సంవత్సరం నవంబర్ 21 అమ లులోకి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకు లు జి. నెట్టేకాంటయ్య, గోపాల్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని సంఘల నాయకులు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు గోదావరి పుష్కరాల నిధి నుండి ఐదు కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి వినతి





**కాకినాడ జిల్లా జగ్గంపేట అమరావతి ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం (జియ్యాన్న) ఆలయ పునరుద్ధరణకు గోదావరి పుష్కరాల నిధి నుండి 5 కోట్లు మంజూరు చేయాలని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వినతిపత్రం అందజేసిన ఆలయ ధర్మాధికారి జనార్ధన వరాహ నరసింహమూర్తి ఆచార్యులు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిని అనుకుని దాదాపు 700 సంవత్సరాలు పూర్వం నుండి భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి (జియ్యాన్న మఠం) అభివృద్ధికి ఆలయం పునర్ధారణకు గోదావరి పుష్కరాలు 2027 నిధుల నుండి ఐదు కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రం అందజేశామని సెక్రటేరియట్లో ఆమోదముద్ర వేసి తీసుకున్నారని వారి తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో 80 సంవత్సరాలుగా ఉన్నప్పటికీ ఎక్కడ మరమ్మతులు కానీ పునరుద్ధరణ కానీ నోచుకోలేదని 12 సంవత్సరాల క్రితం అప్పటి పుష్కరాల అప్పుడు పది లక్షల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించడంతో చిన్నచిన్న పనులు పూర్తి చేసుకుందామని మళ్లీ ఇప్పుడు పుష్కరాలు రావడం ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించడంతో అందులో తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కూడా చేర్చి నిధులు కేటాయించి ఆలయ పునరుద్ధరణకు సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరామని చైర్మన్ దాపర్తి సీతారామయ్య, నరసింహమూర్తి ఆచార్యులు అన్నారు.

# 2026-27 ఐదు నెలల ఆర్థిక బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న శాసనసభ్యులు గొల్లపల్లి...



**యానం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాల్లో యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస పాల్గొన్నారు.. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఓట్ ఆన్ అకౌంట్' బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈసమావేశములో యానం శాసనసభ్యులు గొల్లపల్లి మరియు కళ్యాణ సుందరం యానంలో ముఖ్య సమస్యగా ఉన్న ప్రజాపనులశాఖలో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్ మరియు ఎఫ్.టి.సి.ఎల్.ఆర్ పదోన్నతి మరియు జీతాలు పెంపుకోసం ప్రస్తావించడం జరిగింది అదేవిధంగా గెస్ట్ టీచర్లు మరియు మిల్క్ బాయిలర్ విధులు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని కోరడం జరింగింది.. ఇప్పటికే గతఅసెంబ్లీ సమావేశాల్లో చెప్పిన విధంగా బి.జె.పి మరియు ఎన్.ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా 18 ఏళ్ళు నిండిన మహిళలకు మహిళా శక్తి పథకం కింద 1000 రూపాయల నుండి 2500 రూపాయలు పెంచడం జరిగిందని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. రాబోయే రోజుల్లో బి.జె.పి ప్రభుత్వం కేంద్రం నుండి అనేక నిధులు మంజూరు చేసి పుదుచ్చేరిరాష్ట్రం మరియు యానాం నియోజకవర్గంలో అభివృద్ధికి దోహదపడుతుందని గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోటప్పకొండకు ముస్తాబు అవుతున్న గణపవరం గ్రామ ప్రభ..





**చిలకలూరిపేట ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో వారం రోజుల నుండి గ్రామ యువకులు ఎంతో శ్రమించి కష్టపడి కోటప్పకొండకు ప్రభను సిద్ధం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా ప్రప్రధమముగా గ్రామ ప్రభను ఏర్పాటు చేస్తున్నారు . ఈ సందర్భంగా నాదెండ్ల గ్రామంలో కొలువై ఉన్నటువంటి నందికుంట విఘ్నేశ్వరుని పూజలు చేసి విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతోకోటప్పకొండకు ముస్తాబవుతున్నటువంటి గ్రామ ప్రభను అత్యంత భక్తిశ్రద్ధలతో భాజా భజంత్రీలతో డప్పుల వాయిద్యాలతో కోలాహలంగా శోభాయమానంగా విద్యుత్ కాంతులతో కళ్ళు మిరిమిట్లు కొలిపే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ వంతు బాధ్యతను చేయూతను అందిస్తున్నారు. గ్రామంలోని పెద్దల సహకారంతో అండదండలతో వారి సూచనల మేరకు మొట్టమొదటిసారిగా కోటప్పకొండకు విద్యుత్తు కాంతితో కూడిన ప్రభను ఏర్పాటు చేయటము గ్రామ ప్రజలందరూ కూడా ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రభ నిర్వాహక కమిటీ గ్రామంలో ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అలాగే కోటప్పకొండకు వెళ్లిన దగ్గర్నుంచి గ్రామానికి వచ్చే వరకు కూడా యువతీ యువకులు వారి యొక్క సహాయ సహకారం అందించవలసినదిగా మరి మరి కోరుతున్నారు

# ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం.... జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగంపేట ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అత్యవసర వైద్య ఖర్చులకు, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సల కోసం ఎదురవుతున్న ఆర్థిక బాధలను తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించాలని జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్నామని పేదవారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, పిట్ట అరుణ్, మారిశెట్టి రాధా, ఉండవల్లి చందు, గండే చినరాజు, కొత్తపల్లి సత్యనారాయణ నలమాటి ఆనంద్, నాని రాజు, ఆయిల్ స్వామి, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీల అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం చేకూర్చాలి

కోటనందూరు మండల బూత్ కమిటీలు అబ్జర్వర్ కొత్త కొండబాబు
మాజీ మంత్రి యనమల రామకృష్ణుడిని కలిసి బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు.



**కాకినాడ జిల్లా జగ్గంపేట, తుని ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** తుని నియోజకవర్గం కోటనందూరు మండలం బూత్ కమిటీల అబ్జర్వర్ వెల్లిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొత్తకొండబాబు) ముందుగా టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సీనియర్ టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడిని తేటగుంట క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు. అనంతరం కోటనందూరు మండలంలోని ముఖ్య నాయకులు తుని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్బాయి, తలుపులమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ గాడి రాజబాబు, మేడికొండ నూకరాజు, కోటనందూరు గ్రామ ముఖ్య నాయకులు అంకంరెడ్డి రమణ తదితరులను కలిసి టిడిపి బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థగతంగా బలోపేతం చేసుకోవాలని రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషిచేసి రాష్ట్రంలో కూటమి పార్టీలకు తిరుగు లేదని నిరూపించాలని ఆయన అన్నారు.

# తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల నూతన తహసీల్దార్ గా నియమితులైన మురళీబాబు ను అంతాడ పంచాయితీ సర్పంచ్ సుర్ల చంద్రరావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురళీబాబు కు పుష్ప గుచ్చం అందించి దుశాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు సర్పంచ్ చంద్రరావు మాట్లాడుతూ తమ పంచాయితీ లో కొన్ని గ్రామాల భూములకు పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. అలాగే మారుమూల నున్న టెంకలపనుకు ఇతర ప్రాంత గ్రామాలకు వెళ్లేందుకు రోడ్ల సౌకర్యం, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వీటిని పెమెంట్ల్ అందిల్సాలి ఉందని వారంతా తహసీల్దార్ మురళీబాబు కు తెలియజేసారు. వీటిపై సానుకూలంగా స్పందించి వాటినీ పరిష్కారం చేసేందుకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిపారు.

# నూతన ఎస్ ఐ ను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం మంప పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ ఐ గా నియమితులైన సిదరి శ్రీనివాస్ ను మండల అధ్యక్షులు కాకురి చంద్రరావు, మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, మండల టీడీపీ యూత్ సూరబోయిన చిన్నిబాబు, స్థానిక సర్పంచ్ లు పిటా సింహాచలం, మాకాడ బాలరాజు, అరకు ఐ టీడీపీ కార్యదర్శి కురుజు శ్రీను బాబు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ ఐ కు పుష్ప గుచ్ఛం అందించి దుశాలువ తో సన్మానం చేశారు. అనంతరం మండల పార్ట్ అధ్యక్షులు కాకురి చంద్రరావు మాట్లాడుతూ మండల పరిధిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్న వారి పేర్లు తెలిపి సాధారణంగా చోటు చేసుకునే సమస్యలు, పలు మారుమూల గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు రోడ్లు, సరైన ఫోన్ సౌకర్యం, రహదార్లు నేటికీ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న సాధారణ పరిస్థితులను నూతన ఎస్ ఐ కు తెలియజేసారు. అలాగే మండలానికి నియమితులైన నూతన తహసీల్దార్ మురళీబాబు ను టీడీపీ నాయకులు బృందం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఆయనకు పుష్ప గుచ్చాం అందించి దుశాలువ తో సన్మానం చేశారు.

## త్రిపురాంతకేశ్వర దేవాలయం పాలకమండలి సభ్యునిగా డైరెక్టర్..నానా నాగేశ్వరరావు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** అత్యంత ప్రతిష్టాత్మకమైన,శతాబ్దాల చరిత్ర కలిగిన త్రిపురాంతకేశ్వర ,శ్రీ మత్ బాల త్రిపురసుందరిదేవి దేవాలయాల పాలకమండలి సభ్యుని డైరెక్టర్ గా నానా నాగేశ్వరరావు నియమించబడ్డారు. యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న కార్యదక్షులు గూడూరి ఎరిక్షన్ బాబు కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నా నియామకానికి సహకరించిన ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులకు,ఎర్రగొండపాలెం బ్రాహ్మణ సంఘం నాయకులకు నా ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ హర్ష టీ టైమును ప్రారంభించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు





**కాకినాడ జిల్లా కోటనందూరు మండలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కోటనందూరు మండల కేంద్రంలో గురువారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త వెలగా వెంకట కృష్ణారావు చేతుల మీదుగా కోటనందూరు గ్రామంలో శ్రీ హర్ష టీ టైమును ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇటువంటి రంగాల్లోకి రావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ప్రభుత్వం చిరు వ్యాపారులకు వెలుగు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని యువత చెడు వ్యసనాలకు లోబడకుండా స్వయం ప్రతిపత్తిన జీవించడానికి ఇది ఒక మార్గదర్శకం అవుతుందని యువతకు ఆదర్శంగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రుత్తల శ్రీనివాస్ బోడపాటి సత్యనారాయణ నిమ్మది సత్యనారాయణ జాన్ ముప్పిడి జమీలు తదితరులు పాల్గొన్నారు

## విజయవాడలో ఏపీఆర్డిసి బోర్డు మీటింగ్లో పాల్గొన్న డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ)

### ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో పలు రోడ్లకు నిధులు కేటాయించాలని చైర్మన్,ఎండిలకు వినతిపత్రం



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) చెప్పారు. విజయవాడలో జరిగిన ఏపీఆర్డిసి బోర్డు మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని చైర్మన్ ప్రగడ నాగేశ్వరావుకు,ఎండి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ దశాబ్దాల కాలంగా నియోజకవర్గంలో అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను వివిధ శాఖల సమన్వయంతో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. అభివృద్ధికి నోచుకోని మరిన్ని రహదారులను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించేలా బోర్డు మీటింగ్లో ప్రస్తావించాలని ఎమ్మెల్యే అన్నట్టు వెన్నా శివ తెలిపారు. వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చైర్మన్,ఎండిలు సానుకూలంగా స్పందించారని శివ స్థానిక మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,కత్తిపూడి టౌన్ అధ్యక్షులు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,సీనియర్ నాయకులు కొయ్యా రమణ, మజాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందని ద్రాక్ష.....?


వైద్య అధికారులు మాయాజాలం

వైద్య అధికారులు సమయపాలన ఎక్కడ....?

వైద్య అధికారులకు సూపర్వైజర్లు సిబ్బంది అడుగులకు మడుగులు

రోగులు వైద్య అధికారుల కోసం ఎదురుచూపులు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందని ద్రాక్షగా మారింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో రోగులు పడరానిపాట్లు పడుతూ అష్ట కష్టాలు పడుతున్నారు పది గంటలు దాటినా సిబ్బందిపత్తాలేరుడాక్టర్ల కోసం రోగులపడిగాపులు కాస్తున్నారు గంటల పాటు తల్లిడిల్లిన బాధితులు ఆస్పత్రిలో సిబ్బంది సమయపాలన పాటించకపోవటంతో రోగులు నానా అవస్తలు పడిన సంఘటన చందోలు పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయిచందాలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అనేక గ్రామాల నుంచి రోగులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు గురువారం గ్రామంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ మహిళా కూలీ చేతికి తీవ్ర గాయమైంది దీంతో ఆమెను హుటాహుటిన సిబ్బంది ఉదయం 8 గంటలకు స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి ఆమె వైద్యుల కోసం 10.30 వరకు వేచి చూసినా డాక్టర్ల జాడ కనిపించలేదు గతంలో గ్రామానికి చెందిన వెంకటేశం అనే వ్యక్తికి ఓ ప్రమాదంలో చేతికి గాయమైంది. దీంతో ఆయన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చినా వైద్యులు అడ్రస్సే లేరు వైద్యది అధికారుల సమయపాలన నిర్లక్ష్య తీరుపై బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు డిఎం హెచ్ ఓ కఠిన చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామాల ప్రజలు రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటు అధికారులు ఇటు సిబ్బంది ప్రతిరోజూ ఇదే తంతు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా వైద్య అధికారుల తీరు ప్రజలకు శాపంగా మారింది అని చెప్పవచ్చు

## పాతాళగంగ స్నాన ఘట్టాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పరిశీలన



**శ్రీశైలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం పాతాళగంగ వద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను గురువారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. స్నాన ఘట్టాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉన్నాయా, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉందా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. దుస్తులు మార్చుకునే గదులు శుభ్రంగా ఉంచుతున్నారా ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారా అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నియమించిన గజ ఈతగాళ్లు (లైఫ్ గార్డులు) ఎంతమంది ఉన్నారు, వారు విధుల్లో నిరంతరం అందుబాటులో ఉన్నారా అనే విషయంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణంలో సురక్షితంగా స్నానాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం విధుల్లో ఉండి పరిశుభ్రతను కాపాడాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా సమన్వయంతో పనిచేసి, అన్ని మౌలిక సదుపాయాలను పర్యవేక్షిస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

## కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో దేవనకొండలో భారీ ర్యాలీ ,బహిరంగ సభ...



**దేవనకొండ ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కార్మిక, రైతు, కూలీల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు పెంచడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కష్టపడుతున్నాయని పేదలను కొట్టి పెద్దలకు విందు భోజనం పెడుతున్నారని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్ లు పేర్కొన్నారు. గురువారం దేశవ్యాప్తంగా దుర్మార్గమైన లేబర్ కోడ్ల రద్దు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కాపాడుకునేందుకు, కనీస వేతనాలు, రైతుల గిట్టుబాటు ధరలపై, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి బస్టాండ్ వరకు కార్మికులు, కూలీలు, రైతులు, స్కీమ్ వర్కర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక ,రైతుల వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక బస్టాండులో కార్మిక సంఘం నాయకులు నరసారావు, అశోక్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, శ్రమశక్తిని, ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నాయని అన్నారు. మతం పేరుతో, కులం పేరుతో, ప్రాంతీయం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ప్రజా సమస్యలను పక్కదో పట్టిస్తున్నాయని ఆరోపించారు. అవకాశవాద ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు అందరూ సిద్ధం కావాలని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడం వల్ల కార్మికుల హక్కులకు భంగం వాటిల్లుతుందని, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచాలని, భేరసారాల హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, పనిగంటలు ఎనిమిది నుండి 12 గంటలకు పెంచడం పై, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. అసంఘటితరంగా కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్స్, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీల లకు సమగ్ర కార్మిక సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఉద్యమ తీవ్రతను తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కూలీలు, కార్మిక, రైతు, యువజన , విద్యార్థి సంఘాల నాయకులు మాధవ కృష్ణ, మహబూబ్ బాషా, బజారి, కండప్ప ,రాజశేఖర్, కృష్ణ, భాస్కర్, బడే సాహెబ్, కెపి రాముడు సుధాకర్ రవీంద్ర, మహీంద్రా, నాగేంద్ర, రాజన్న, బలరాముడు, సూరి ,అనిల్, నాగరాజు , జ్యోతిలక్ష్మి, మాభాన్నీ,లక్ష్మీదేవి సరోజ మంగమ్మ, విజయలక్ష్మి, తులసి, రాధా, మీనా, వెంకటలక్ష్మి,యూసుఫ్, వీరేంద్ర, ,కృష్ణ, భాస్కర్, దుబ్బన్న, నరేష్, రాముడు, భాష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో టెలికాం సేవలపై సమీక్ష

### భక్తులకు నిరంతర ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి -- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**శ్రీశైలం శ్రీశైలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, కమ్యూనికేషన్ సేవలు అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులను సూచించారు. గురువారం శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారితో కలిసి బిఎస్ఎన్ఎల్ అధికారులు, వివిధ సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులు, ఫైబర్ నెట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు రోజుల్లో సుమారు మూడు లక్షల మంది భక్తులు శ్రీశైలానికి రానున్న నేపథ్యంలో, ఫోన్ కాల్స్ మరియు ఇంటర్నెట్ వినియోగం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని... భక్తులకు ఎటువంటి సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, క్యూలైన్లు, దేవస్థానం పరిసరాలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి మార్గాలలో సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. తాత్కాలిక మొబైల్ టవర్‌లు (మొబైల్ బూస్టర్ యూనిట్లు) ఏర్పాటు చేయడం, ప్రస్తుత టవర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఫైబర్ నెట్ కనెక్షన్లను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి కాల్ డ్రాప్స్, నెట్‌వర్క్ జామ్ సమస్యలు లేకుండా 24 గంటల మానిటరింగ్ వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం దృష్ట్యా సేవలలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ఏ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని టెలికాం సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ స్పష్టం చేసారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారు మాట్లాడుతూ, అత్యవసర సేవలు, పోలీస్ కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యల సమన్వయం కోసం నిరంతర కమ్యూనికేషన్ అత్యంత కీలకమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో దేవస్థానం అధికారులు, టెలికాం విభాగ సిబ్బంది, ఫైబర్ నెట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శెభాష్ చిన్న బోయలపల్లి చిన్నారి శివ లక్ష్మీ

### స్టేట్ స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి శివ లక్ష్మీనీ సత్కరించిన ఎంఈఓలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని యంపిపియస్ చిన్నబోయలపల్లి పాఠశాలలో 75 రోజుల ఎఫ్ ఎల్ ఎన్ తరగతులు చక్కగా నిర్వహిస్తూ గౌరవ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి గారి వెబెక్స్(జూమ్ మీటింగ్)కార్యక్రమంలో చక్కటి ప్రతిభాపాటవాలతో విద్యార్థులకు బాగా తర్ఫీదు నిచ్చి న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంచన ని ,చక్కగా ఉచ్ఛారణా దోషాలు లేకుండా తెలుగు , ఇంగ్లీష్ లలో చదవటం, లెక్కలు సామర్థ్యాల తో పాటు సాంఘిక అంశాలపట్ల అవగాహనతో గౌరవ ఎ డి సుబ్బారెడ్డి చే శభాష్ అనిపించుకున్న చిన్నారి శివలక్ష్మిని -మరియు చిన్నారి తల్లి దండ్రులను(చిన్న వెంకటేశ్వర్లు , అచ్చుమ్మ)యంఇఓ లు శ్రీ ఆంజనేయులు మరియు శ్రీ మల్లూ నాయక్ లు సన్మానించి స్వీట్లు , మొమెంటో , చిన్నారి కి దుస్తుల బహూకరణ చేశారు. యంఇఓ పి ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలకు సాధారణంగా భయం ,బెరుకు వుంటాయనీ ఉపాధ్యాయులు వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి చక్కగా మాట్లాడే నైపుణ్యం పెంపొందించాలనీ , విద్యార్థులు విషయాలను బట్టీ పెట్టటం కాకుండా అవగాహన తో నేర్చుకునే విధంగా తర్ఫీదు నివ్వాలని , అలాంటి పిల్లలు మంచి ఆలోచనా ధోరణితో చదువగలుగుతారనీ చిన్నారి శివలక్ష్మీ వెబెక్స్ లో చాలా సృజనాత్మకత తో చక్కని సమాధానాలతో అందరిచే ప్రశంశించబడుతుందనీ, ముఖ్యంగా గౌరవ ఏడి సుబ్బారెడ్డి అభినందించడం గొప్ప వరమని అలా చక్కగా మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయురాలు శ్రీమతి కాంచన గారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థులు 100 % స్కై లో వుండేలా తర్ఫీదునివ్వాలన్నారు. మరో యంఇఓ శ్రీ మల్లూ నాయక్ గ మాట్లాడుతూ ఏవిషయం కూడా తేలికగా తీసుకోకుండా కష్టపడితే ఫలితం బాగుంటుందనీ , ఎఫ్ ఎల్ ఎన్ తరగతులు టైం టేబుల్ ప్రకారం నిర్వహించి మండలంలో అందరూ ఇలా శివలక్ష్మి లాగా తయారు కావాలనీ ఉపాధ్యాయులు ఆవిధంగా కృషిచేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యంఇఓ లతో పాటు ఉపాధ్యాయులు మానస, రేణుక శివ లక్ష్మీ తల్లితండ్రులు చిన్న వెంకటేశ్వర్లు, అచ్చుమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు పోరాడుతాం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కే యం రఫీ



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** లేబర్ కోడ్ రద్దు, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కై దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో భాగంగా యర్రగొండపాలెం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కార్పొరేట్లకు బానిసలు గా తయారు చేసే 4 లేబర్ కోడ్స్ లను రద్దు చేసేంతవరకు కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని అన్నారు. స్వతంత్రం ముందు తర్వాత నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడం కార్మిక వర్గాన్ని ఉరి తీయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క కార్మిక వర్గానికి వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కీం వర్కర్లు రోడ్లపై కొచ్చి ఆందోళన చేశారని ఇప్పటికైనా సరే కూటమి ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అయినా కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని అన్నారు. లేనిపక్షంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. అసంఘటిత కార్మికులైన బిల్డింగ్ ,ఆటో, ముఠా, కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఎన్నికల అప్పుడు సిపిఎస్ రద్దు చేస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ రద్దు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, పిఆర్సి కమిషన్ వేయకుండా ఉద్యోగుల కార్మికులను అవమాన పరుస్తున్నారని అన్నారు. ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందినయని అందుకు నిదర్శనం దేశవ్యాప్తంగా ఈరోజు జరిగిన జాతీయ సమ్మె అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎస్ కే అమీర్ భాష, టి సత్యనారాయణ, అంగన్వాడి యూనియన్ నాయకులు మల్లీశ్వరి, సుభాషిని , రామకుమారి, సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రవణమ్మ సివిల్స్ సప్లై ముఠా నాయకులు బాల కాశయ్య, రవి, నారాయణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం వ్యవస్థాపక దినోత్సవం...!!

### ఏ.ఐ.పి.డబ్ల్యూ.ఏ ఆధ్వర్యంలో...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ అనుబంధ సంఘం (ఏ.ఐ.పి.డబ్ల్యూ.ఏ) అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.బి.బి,బి. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో వాల్మీకి నగర్లో బి.సునీత అధ్యక్షత వహించారు. ఎస్బిబి జెండా ఆవిష్కరించారు. ఏ.బీ.ఎం పాలెంలో లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. ఇందిరానగర్ కాలనీలలో కాటే పోగు.మరియమ్మ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు ఎస్.బీ.బీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్ని రకాల హక్కుల పోరాటాలపై ప్రధానంగా జీవించే హక్కు పై పోరాడాలని ఎందుకంటే ఈ రోజుల్లో కుదించకపోతున్న పాలనలో విద్య ఉన్న ఉపాధి రంగాలు ప్రభుత్వ పరిశ్రమలు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రైవేటు పరం చేయడం వలన మహిళలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఇంటా బయట ఎక్కడ కూడా మహిళలకు రక్షణ లేదని మద్యం ఆదాయం ద్వారా సంపాదించి సూపర్ సిక్స్ అమలు చేయాలని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్లో మధ్యప్రదేశ్గా చేసి ప్రజలను బానిస చేశారన్నారు. దీనివలన రాష్ట్రంలో మద్యము గంజాయి డ్రగ్స్ విపరీతంగా సేవించి యువత చెడు మార్గం పడుతుందన్నారు. ఇంత జరుగుతున్న పోలీస్ వ్యవస్థ నిర్మూలించే పరిస్థితి లేదన్నారు. అదే విధంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ప్రతి నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఇంటి స్థలాలతో పాటు కొత్త ఇల్లు మంజూరు చేస్తామని కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నేటికీని హామీ అమలు చేయలేదన్నారు. వీటి సాధనకై మహిళల హక్కుల రక్షణకై మహిళల జరుగుతున్న హింసకు దాడులకు ప్రతిఘటించి ప్రగతిశీల మహిళా సంఘం చేస్తున్న ఉద్యమాలకు మహిళలు కదిలి రావాలని పోరాటల స్ఫూర్తితో ప్రభుత్వాల మెడలు ఉంచి మన హక్కులు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో పి.ఓ.డబ్ల్యు నాయకురాలుచరిబి సంఘీ భావం తెలియజేయడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలోమహిళా సంఘం నాయకురాలువి. నాగేంద్రమ్మ,ఎస్.ముత్తు,జాబి బి,గీతాంజలి,బి. మద్దమ్మ,రత్నమ్మ,కాశమ్మ,ఖాజాబీ,మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

